


PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 04 శుక్రవారం అక్టోబరు 02, 2026 పేజీలు : 4 వెల : 2/-



PRGI: APTEL/25/A2478
క్రైం కౌంటర్
webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను!

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇచ్చార్జీలు
- నియోజక వర్గ ఇచ్చార్జీలు కావలెను.

సమాజ సేవే మా లక్ష్యం.. రండి! మా తోడుగా నిలవండి!!

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు 98497 07349


అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నెలకొన్న న్యాయపరమైన ఉత్కంఠకు తెరదించుతూ ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పలు సవాలు పిటిషన్లపై గురువారం తీర్పు వెలువరించిన ధర్మాసనం.. రాబోయే ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి మళ్లీ ఊపందుకోనుంది. మరోవైపు హై కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల విషయంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. 34 శాతం కోటాతో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటుతున్నాయంటూ రాష్ట్ర హైకోర్టు రెండు జీవోలను గురువారం కొట్టివేసింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామన్న ప్రభుత్వం.. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఈ అంశంపై తక్షణమే సుప్రీం కోర్టుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.




# స్థానిక పోరుకు గ్రీన్ సిగ్నల్!

## ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించండి.. ఏపీ హైకోర్టు ఆదేశం

- 34 శాతం బీసీ రిజర్వేషన్ల జీవోలు కొట్టివేత..
- 50 శాతం పరిమితిలోనే పునర్విభజన
- ఓటర్ల జాబితా, వార్డుల పునర్విభజనపై వైసీపీ పిటిషన్లు డిస్మిస్
- సుప్రీం కోర్టును ఆశ్రయించనున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఓటర్ల జాబితాపై వైసీపీకి ఎదురుదెబ్బ

ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తయి, తుది ఓటర్ల జాబితా వెలువడిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఓటర్ల జాబితా అంశాన్ని కారణంగా చూపుతూ ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి తగిన ఆధారం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

### బీసీ రిజర్వేషన్లకు బ్రేక్?

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలను హైకోర్టు కొట్టివేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా జీవోలు ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. దీంతో సుప్రీంకోర్టు నిర్దేశించిన పరిమితికి లోబడి రిజర్వేషన్లను పునర్విభజించి ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### వార్డుల పునర్విభజనపైనా పిటిషన్లు డిస్మిస్

పంచాయతీల విలీనం, వార్డుల పునర్విభజన తదితర అంశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా హైకోర్టు తుది తీర్పు వెలువరించింది. ఈ అంశాలకు సంబంధించిన పిటిషన్లను కూడా ధర్మాసనం తిరస్కరించింది. దీంతో స్థానిక ఎన్నికల నిర్వహణకు అడ్డుగా ఉన్న ప్రధాన న్యాయపరమైన అంశాల్లో స్పష్టత వచ్చినట్లయింది.

### ఇక ఎన్నికల సందడి

హైకోర్టు ఆదేశాలతో రాష్ట్ర ఎన్నికల సంఘం తదుపరి ప్రక్రియపై దృష్టి సారించాల్సి ఉంది. ఆరు వారాల వ్యవధిలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాల్సి ఉండటంతో.. ఓటర్ల జాబితాలు, రిజర్వేషన్లు, నియోజకవర్గాలు, వార్డుల వారీగా ఏర్పాట్లు వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో రాజకీయ సమీకరణాలు కూడా వేగంగా మారే అవకాశం ఉంది. తీర్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి భిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం కావడంపై కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తుండగా.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ వైఖరిని వైసీపీ తప్పుబడుతోంది. మొత్తంగా హైకోర్టు తీర్పుతో స్థానిక ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడగా.. ఇక గ్రామం నుంచి పట్టణం వరకు రాజకీయ వేడి పెరగనుంది.

### జడలు విప్పనున్న ఎల్ నినో! అక్టోబర్ నుంచే..



02

### గుసగుస..!




## సంక్షేమం అభివృద్ధి రాష్ట్రానికి రెండు కళ్ళ లాంటివి

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం రేపల్లెలో గురువారం జయప్రదంగా సాగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారులి. లితదుపరి జిల్లా, రేపల్లె నియోజకవర్గం అభివృద్ధిపై జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారుమాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వంగా నిరూపించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల సేవలో పాల్గొంటున్నారని మంత్రి సత్య ప్రసాద్ చెప్పారు. ఎన్నికల మందు ప్రకటించిన మాదిరిగా సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా

మిగతా 2లో.

# సత్యం.. అహింస.. సేవ

- తరాలు మారినా చెరగని గాంధీజీ బాట
- దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. సమాజానికి విలువల మార్గం చూపిన మహాత్ముడు

క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మహాత్మా గాంధీ పేరు చిరస్మరణీయం. ఆయుధం చేతబట్టకుండా.. సత్యం, అహింస అనే మార్గాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన మహానేత గాంధీజీ. ఆయన చూపిన మార్గం భారత స్వాతంత్ర్య పోరాటానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచింది.

**సత్యమే ఆయన బలం ..** మహాత్మా గాంధీ జీవితంలో సత్యానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ సత్యాన్ని పాటించాలనే సందేశాన్ని ఆయన ప్రజలకు అందించారు. ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా నిజాయితీని వీడకూడదనే విలువను ఆయన జీవితం చాటిచెప్పింది.

**అహింసతోనే మహా ఉద్యమం**

అహింసా సిద్ధాంతాన్ని ప్రజా ఉద్యమానికి బలమైన సాధనంగా మలిచిన నాయకుడిగా గాంధీజీ ప్రత్యేక గుర్తింపు పొందారు. హింసకు తావులేకుండా ప్రజలను సమీకరించి స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరిచారు. అహింస బలహీనత కాదని.. అది గొప్ప నైతిక శక్తి అని ఆయన ఆచరణ ద్వారా నిరూపించారు.




**స్వచ్ఛత.. స్వదేశీ.. స్వావలంబన**

స్వాతంత్ర్యంతో పాటు స్వచ్ఛత, స్వదేశీ వస్తువుల వినియోగం, గ్రామీణాభివృద్ధి, స్వావలంబన వంటి అంశాలకు గాంధీజీ ప్రాధాన్యం ఇచ్చారు. ప్రతి వ్యక్తి తన బాధ్యతను గుర్తించి సమాజం కోసం పనిచేయాలని ఆయన కోరుకున్నారు.

**సమాజమే కుటుంబంగా.. ప్రతి మనిషి సమానమే**

కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా సమాజంలో

మిగతా 2లో.


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# సత్యం.. అహింస.. సేవ

**మొదటిపేజీ తరువాయి**

సమానత్వం నెలకొనాలని గాంధీజీ ఆకాంక్షించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. సమాజంలో చివరి వ్యక్తి సంక్షేమాన్ని కూడా పట్టించుకోవాలనే ఆలోచనను ముందుకు తీసుకువచ్చారు.

**నేటి తరానికి గాంధీజీ సందేశం**

ప్రస్తుత సమాజంలో సాంకేతికత, ఆధునిక జీవనశైలి వేగంగా మారుతున్నప్పటికీ.. సత్యం, అహింస, మానవత్వం, సేవ వంటి విలువలకు ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదు. వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ ప్రయోజనాన్ని కూడా ఆలోచించాలనే గాంధీజీ సందేశం నేటి తరానికి ఎంతో ప్రాసంగికం.

**జయంతి వేడుకలకే పరిమితం కాకూడదు**

గాంధీ జయంతి అంటే కేవలం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం మాత్రమే కాదు. ఆయన ఆలోచనలను మన జీవితాల్లో ఆచరించడమే నిజమైన నివాళి. ఒక మంచి పని చేయడం.. ఒకరికి సహాయం చేయడం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం.. నిజాయితీగా వ్యవహరించడం ద్వారా గాంధీజీ ఆశయాలకు జీవం పోయవచ్చు. గాంధీజీ చూపిన మార్గం ఒక్కరోజు కోసం కాదు.. ప్రతి రోజూ ఆచరించాల్సిన జీవన విధానం. "మహాత్ముడి జ్ఞాపకం మనసుల్లో.. ఆయన ఆశయం మన చేతల్లో.." అదే గాంధీ జయంతికి నిజమైన అర్థం.

# సంక్షేమం అభివృద్ధి రాష్ట్రానికి రెండు కళ్ళ లాంటివి

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**మొదటిపేజీ తరువాయి**

అమలు చేస్తున్నారని కితాభిచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోదీ కేంద్రంలో పనిచేస్తుంటే తదనుగుణంగా రాష్ట్రంలో సీఎం పాలన సాగిస్తున్నారని వివరించారు. పరిపాలన వికేంద్రీకరణతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. అన్ని ఇబ్బందులను అధిగమిస్తూ పేదల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం 12సార్లు పేదల వద్దకు వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రతి రోజు 18 గంటలు కష్టపడుతూ ప్రజల సమస్యలన్నిపరిష్కరిస్తున్నారన్నారు. ప్రపంచ వృద్ధుల సంక్షేమ దినోత్సవం రోజు రేపల్లెలో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి అయన చేతుల మీదుగా వృద్ధులకు పింఛన్ పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. పేదవాడి కష్టం తెలిసిన నాయకుడిగా పింఛన్ పథకంతో పేదలకు భరోసాగా నిలిచారని, వృద్ధులకు అండగా ఉన్నారన్నారుప్రజల తాగు సాగునీరు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణతో ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్లడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రేపల్లెకు 100 పడకల ఆసుపత్రి రానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. అలాగే ఎం ఎస్ ఎం ఈ పార్క్ రేపల్లెకు రానుందన్నారు. సమర్ స్టోరేజ్ సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించారన్నారు. నిజాంపట్నం హార్బర్ ను తప్పకుండా ముఖ్యమంత్రి పూర్తి చేస్తారని చెప్పారు. రాష్ట్రం, జిల్లా వేగంగా అభివృద్ధి చెందాలంటే ట్రిబుల్ ఇంజెన్ సర్కార్ ఏర్పాటు తీసుకోవాల్సిన అవసరం ఉందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలోనూ కూటమి పాలన కొరకు అందరూ సహకరించాలన్నారు. ప్రజల వద్దకు పాలనతో ముఖ్యమంత్రి ప్రజల్లోనే ఉంటూ.. ప్రజల సంక్షేమ కొరకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో రూ.15,240 కోట్ల ప్రణాళికతో జిల్లాను అభివృద్ధి చేయడానికి కేంద్ర అనుమతించిందన్నారు. జాతీయ రహదారులకు రూ.9,100కోట్లు, రైల్వే లైన్ల నిర్మాణం కొరకు రూ.5,500 కోట్లు, పర్యాటక రంగం అభివృద్ధికి రూ.97.80 కోట్లు, ఆక్వా రంగం హార్బర్ నిర్మాణాలకు రూ.540 కోట్లు, మచిలీపట్నం నుంచి ఒంగోలు వరకు జాతీయ రహదారి విస్తరణపై రూ.2,500 కోట్లతో డిపిఆర్ పూర్తిచేసి టెండర్ దశకు చేరిందన్నారు. అమరావతి- గుంటూరు-నిజాంపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే కొరకు రూ.1,500 కోట్లు మంజూరయ్యాయన్నారు. అద్దంకి యాక్సెస్ కంట్రోల్ కారిడార్ కొరకు మరో రూ.2,500 కోట్లు మంజూరు అయిందన్నారు. రేపల్లె నియోజకవర్గంలో మచిలీపట్నం నుంచి బాపట్ల వరకు రూ.2,200 కోట్లతో నూతన రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్, నిజాంపట్నం హార్బర్ త్వరలోనే పూర్తి కానుందన్నారు. పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ జరగడసంతోషదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పేదలైన లబ్ధిదారులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. పేదల కొరకు సంక్షేమ పథకాలు సమర్ధంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, సర్వ సీఈవో కరుణ, జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డి ఆర్ ఓ లవన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల అభివృద్ధికి పర్చూరుకు ప్రత్యేక అవకాశం

## హార్టికల్చర్ హబ్ తొలి దశలో అవకాశం..

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



**రేపల్లె, అక్టోబరు 1:** రేపల్లె పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కలిశారు. మంత్రులతో కలిసి ముఖ్యమంత్రికి ఏలూరి స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబునాయుడు హార్టికల్చర్ స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గంలో సాగవుతున్న వివిధ ఉద్యాన పంటలు, సాగు విధానాలు, రైతులకు ఉన్న అవకాశాలను ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యమంత్రికి వివరించారు. హార్టికల్చర్ హబ్ తొలి దశలో పర్చూరు నియోజకవర్గానికి అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఆయిల్‌పామ్, మిరప, కూరగాయలు, మామిడి తదితర పంటల సాగుకు ఉన్న అవకాశాలను వివరించారు. రైతుల అవసరాలు, ఉద్యాన రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు తెలిపారు. హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో పర్చూరు ప్రాంత రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, పంట అనంతర నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ తదితర రంగాల్లో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం పర్చూరు నియోజకవర్గానికి తొలి దశలో అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

# జడలు విప్పనున్న ఎల్ నినో! అక్టోబర్ నుంచే..

**అక్టోబర్ రాకతో నైరుతి రుతుపవనాలు ముగిశాయి.. ఇక వాతావరణంలో మరో కీలక మార్పు మొదలుకానుంది. ఎల్‌నినో మరింత బలపడుతున్న వేళ.. అక్టోబర్ నుంచే దాని ప్రభావం కనిపించే అవకాశాలున్నాయని భారత వాతావరణ శాఖ తాజా అంచనాలు చెబుతున్నాయి. ఈశాన్య సీజన్‌లో దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగానే ఉండొచ్చని తెలుస్తోంది. అదే సమయంలో..**



చాలా ప్రాంతాల్లో పగటి పూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందట. ఈ మేరకు వాతావరణ ఔట్‌లుక్‌ను తాజాగా విడుదల చేసిన ఐఎండీ.. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు అక్టోబర్ నుంచి పుంజుకుని, నవంబర్‌లో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశముందని పేర్కొంది. రాబోయే రోజుల్లో.. దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని చెబుతోంది. అయితే వాయవ్య భారతంలోని కొన్ని ప్రాంతాలు, అలాగే దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం నుంచి అతి వర్షాలు కురిసే అవకాశం ఉందట!.

**నైరుతి మాదిరే..** అక్టోబర్--డిసెంబర్ పోస్ట్ మాన్సూన్ సీజన్‌లోనూ దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగానే ఉండొచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. వర్షాలతోపాటు ఉష్ణోగ్రతలపైనా ఐఎండీ కీలక అంచనాలు వెల్లడించింది. అక్టోబర్‌లో దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా ఉండొచ్చని పేర్కొంది. దీంతో వర్షాలు తగ్గే పరిస్థితులతోపాటు పగటి వేడి కొనసాగొచ్చని అంచనా.

**నవంబర్‌లో పీక్స్‌కు..** ప్రస్తుతం దేశంలో ఎల్‌నినో పరస్థితులు కొనసాగుతుండగా.. రాబోయే రోజుల్లో మరింత బలపడనున్నాయి. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) ప్రకారం.. రాబోయే నెలల్లో ఎల్‌నినో 'హై' స్థాయికి చేరే అవకాశముంది. నవంబర్--డిసెంబర్ నాటికి గరిష్ఠ తీవ్రతకు చేరే అవకాశముందని డబ్ల్యూఎంఓ పేర్కొంది. ఈ ప్రభావం 2027 ప్రారంభం వరకూ కొనసాగే అవకాశం ఉంది. భారత ప్రభుత్వానికి జూలైలో ఇచ్చిన సమాధానంలోనూ ఐఎండీ.. అక్టోబర్--డిసెంబర్ 2026లో ఎల్‌నినో మరింత బలపడి 'వెరీ స్ట్రాంగ్' కేటగిరీకి చేరొచ్చని తెలిపింది.

భూమధ్యరేఖకు సమీపంలోని పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల జలాలు సాధారణం కంటే వేడెక్కే వాతావరణ పరిస్థితినే ఎల్‌నినో అంటారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా వర్షపాతం, ఉష్ణోగ్రతలు, గాలుల ప్రసరణపై ప్రభావం చూపగలదు. భారత్‌లో ఎల్‌నినో పరిస్థితులు సాధారణంగా రుతుపవన వర్షాలను బలహీన పరిచే అవకాశంతో సంబంధం కలిగి ఉంటాయి. అయితే భారత వర్షపాతాన్ని ఎల్‌నినో ఒక్కటే నిర్ణయించదు. ఐఓడీ, ఎంఎన్‌జే వంటి ఇతర సముద్ర--వాతావరణ పరిస్థితులు కూడా కీలక పాత్ర పోషిస్తాయి.

**13 శాతం లోటుతో నైరుతి..**

ఇప్పటికే 2026 నైరుతి రుతుపవనాలు 12.6 శాతం లోటుతో ముగిశాయి. జూన్--సెప్టెంబర్ మధ్య దేశవ్యాప్తంగా 759.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 868.6 మిల్లీమీటర్లతో పోలిస్తే ఇది 109.2 మిల్లీమీటర్ల లోటు. ఈ లోటుతో 2026 నైరుతి సీజన్ 2001 తర్వాత నాలుగో అత్యల్ప వర్షపాతం నమోదైన సీజన్‌గా నిలిచింది. ఈసారి దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపించాయి. అయితే వర్షపాతాన్ని ప్రభావితం చేసిన అంశాల్లో ఎల్‌నినోతోపాటు అల్పపీడనాలు, మాడెన్--జూలియన్ ఆసిలేషన్ (ఎంఎన్‌జే) వంటి ఇతర వాతావరణ వ్యవస్థలూ ఉన్నాయి. అందువల్ల సీజన్‌లో నమోదైన లోటును ఎల్‌నినో ఒక్కదానికే ఆపాదించలేమని ఐఎండీ వివరించింది.

## 34% బీసీ కోటాకు షాక్..

# హైకోర్టు తీర్పుతో సుప్రీంకు ప్రభుత్వం!



- స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు
- స్థానిక సంస్థల ఎన్నికలకు ఆరు వారాల్లో ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశం
- 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవోలు కొట్టివేత

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు ఏపీ హైకోర్టు కీలక తీర్పుతో తెరదించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలను హైకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ఆరు వారాల్లో ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.దబీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మొత్తం రిజర్వేషన్లు నిర్ణీత పరిమితిని మించకూడదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోలు చెల్లవని ధర్మాసనం స్పష్టం చేసింది.

**ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియ**

గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. ఎన్నికలను మరింత ఆలస్యం చేయడానికి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను కారణంగా చూపడం సముచితం కాదని కోర్టు పేర్కొంది. బీసీ జనాభా గణన పూర్తయిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్న అభ్యర్థనను కూడా హైకోర్టు అంగీకరించలేదు. అలాగే ా×= ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికలను వాయిదా వేయాలన్న అభ్యర్థనను కూడా తోసిపుచ్చింది.

**తీర్పుపై ప్రభుత్వం తదుపరి అడుగు**

హైకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే సుప్రీంకోర్టులో తదుపరి న్యాయపరమైన పరిణామాలు ఎలా ఉంటాయన్నది కీలకంగా మారింది. ఒకవైపు హైకోర్టు ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించగా.. మరోవైపు 34 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం తదుపరి న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది.

**రాజకీయంగా వేడెక్కిన వాతావరణం**

34 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గతంలోనే ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. ప్రభుత్వం మాత్రం సమకాలీన బీసీ జనాభా వివరాలు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించినట్లు కోర్టుకు వివరించింది. తాజా హైకోర్టు తీర్పుతో స్థానిక ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల అమలు, తదుపరి న్యాయపరమైన చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ చర్చ మరింత తీవ్రతరమైంది.గమనిక: మీ ఒరిజినల్ కాపీలో "మొత్తం రిజర్వేషన్లు 59% మించకూడదు" మరియు "50% దాటకూడదు" అనే రెండు వేర్వేరు వాక్యాలు ఉన్నాయి. తాజా ప్రచురిత నివేదికల్లో హైకోర్టు 50% పరిమితి అంశాన్ని ప్రస్తావించినట్లు ఉంది; అందుకే వార్తలో దాన్ని స్పష్టంగా ఉంచాను.

# ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నాం



**రేపల్లె:** పేదలకు న్యాయం చేయాలనే బాధ్యతతో పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి నెలా నాలుగు సార్లు ప్రజల ముందుకు వస్తున్నామని చెప్పారు. ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ, 9న మీ భూమి-మీ హక్కు, ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, నాలుగో శనివారం సంజీవని కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు సీఎం తెలిపారు. గత 28 నెలలుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నట్లు వివరించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. "చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నా. ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకుంటూ పనిచేస్తున్నా. గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని నిత్యం ప్రజా సేవకులుగా పనిచేస్తున్నాం. గడచిన రెండేళ్లుగా ప్రతి వ్యక్తికి, ప్రతి కుటుంబానికి సాధికారిత తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల్లో ప్రజలు కొట్టిన దెబ్బకు గొడ్డలి పార్టీ నేతలు అలిగి అసెంబ్లీకి కూడా రాకుండా ముఖం చాటేస్తున్నారు.

గత పాలకులు అన్ని వ్యవస్థల్నీ భ్రష్టు పట్టించారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు. సంకల్పంతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నాం. ఆర్థిక సవాళ్లు అధిగమించి సంక్షేమం అందిస్తున్నాం. పెన్షన్లకే ఇప్పటి వరకు రూ.76 వేల కోట్లు ఖర్చు చేశాం. వెంటిలేటర్ పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆక్సిజన్ ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఉంది. బుల్లెట్ స్పీడ్‌తో సుపరిపాలన అందిస్తున్నాం. పేదరికాన్ని ఆర్థిక కోణంలో కాకుండా మానవీయ కోణంలో ఆలోచించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని చూస్తున్నాం. సంక్షేమంతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా అట్టడుగున ఉన్న వారికి చేయూత అందించేలా చర్యలు చేపట్టాం. బంగారు కుటుంబాలను ఎంపిక చేసి వారి జీవన ప్రమాణాలను పెంచేలా చర్యలు తీసుకున్నాం." అని చంద్రబాబు అన్నారు.

# పండుగ వేళ గ్యాస్‌పై బాదుడు.. సిలిండర్ ధరల పెంపు

**ఢిల్లీ :** దసరా పండుగ సీజన్ వేళ కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర మరింత పెరిగింది. అక్టోబర్ నెల తొలి రోజే గ్యాస్ వినియోగదారులకు షాక్ తగిలింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు 19 కిలోల సిలిండర్‌పై ఏకంగా రూ.62.50 పెంచడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ వ్యాపారాలపై అదనపు భారం పడనుంది. అయితే గృహ వినియోగదారులకు మాత్రం ఊరట లభించింది.తాజా పెంపుతో ఢిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర ఏకంగా రూ.2,810కి చేరింది. సెప్టెంబర్‌లో కూడా కమర్షియల్ సిలిండర్ ధర రూ.9.50 పెరిగిన విషయం తెలిసిందే. కాగా, ఈనెలలో కూడా 14.2 కిలోల డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు.



ప్రస్తుతం ఢిల్లీలో రూ.942, ముంబైలో రూ.941.50, చెన్నైలో రూ.957.50, కోల్‌కత్తాలో రూ.968, హైదరాబాద్‌లో రూ.994గా ధరలు కొనసాగు తున్నాయి. కమర్షియల్ గ్యాస్ ధర పెరగడంతో ముఖ్యంగా వ్యాపారుల నిర్వహణ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది.

# రాజాం మున్సిపాలిటీకి ఎన్నికల బాట

**21 ఏళ్ల న్యాయ వివాదానికి తెర.. రిట్ పిటిషన్లు కొట్టివేత**

**రాజాం, అక్టోబరు :** రాజాం మున్సిపాలిటీ హోదాపై 21 ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. కొత్తవలస, గోపాలపురం గ్రామాలకు సంబంధించిన కేసు (డబ్ల్యూపీ నం.19409/2021) సహా సంబంధిత రిట్ పిటిషన్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం గురువారం కొట్టివేసింది. దీంతో రాజాం 3వ గ్రేడ్ మున్సిపాలిటీగా కొనసాగనుంది. న్యాయస్థానం తీర్పుతో మున్సిపాలిటీ హోదాపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోవడంతో ఇప్పుడు రాజాం ఎన్నికలపై దృష్టి మళ్లింది. సంబంధిత కేసులు పెండింగ్‌లో ఉన్న సమయంలో ఎన్నికల చర్యలు చేపట్టబోమని 2021లో ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. అప్పట్లో న్యాయ వివాదం కారణంగా ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగలేదు. ప్రస్తుతం సంబంధిత రిట్ పిటిషన్లు కొట్టివేయడంతో ఎన్నికల నిర్వహణకు ఉన్న న్యాయపరమైన అడ్డంకి తొలగినట్లయింది. మరోవైపు రాజాం మున్సిపాలిటీలో వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయినట్లు ప్రభుత్వం హైకోర్టుకు తెలిపినట్లు తెలుస్తోంది. దీంతో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియలో కీలకమైన అంశాలు పూర్తయిన నేపథ్యంలో ఇక ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వెలువడుతుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఎన్నికలు జరగకపోవడంతో రాజాం మున్సిపాలిటీకి కేంద్ర ఆర్థిక సంఘాల ద్వారా అందే నిధుల వినియోగంపైనా ప్రభావం పడిందని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. 14వ, 15వ ఆర్థిక సంఘాల కింద లభించాల్సిన కోట్ల రూపాయల పనితీరు గ్రాంట్లను కోల్పోయామని పేర్కొంటున్నాయి. ఎన్నికలు ఆలస్యమయ్యే కొద్దీ పట్టణ అభివృద్ధి పనులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హైకోర్టు తాజా తీర్పుతో 21 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి స్పష్టత రావడంతో రాజాంలో ఎన్నికల వాతావరణం నెలకొంటోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఖ ప్రకారం మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించిన నిబంధనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం తదుపరి చర్యలు చేపట్టాల్సి ఉంది.

# దీదీ నేతృత్వంలోని టీఎంసీకి సుప్రీంకోర్టులో చుక్కెదురు..

ఢిల్లీ : మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వర్గానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. డెబిట్ కార్యకలాపాలు సాగకుండా ఫ్రీజ్ చేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను తిరిగి నిర్వహించుకునేందుకు అనుమతించాలని కోరుతూ టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. పార్టీ చిహ్నం వివాదం ప్రస్తుతం ఎన్నికల సంఘం వద్ద పెండింగ్‌లో ఉన్నందున కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఆదాయ వివరాల్లో అవకతవకల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. అయితే, ఆ నాలుగు ఖాతాల్లో దాదాపు రూ.804 కోట్లు ఉన్నాయని టీఎంసీ కోర్టుకు తెలిపింది. ఖాతాల నిలుపుదలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లలో లోపాలు ఉన్నాయని పేర్కొంది. వాటిని వెంటనే తమకు అప్పజెప్పాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. పార్టీలో చీలిక, గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీజ్ చేసినందున, ఈ నిధులకు అసలైన అర్హులు ఎవరనే ప్రధానాంశం ఇంకా తేలాల్సి ఉందని పేర్కొంది. ఈ వ్యవహారంలో నిజానిజాలను పరిశీలించి, వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేయాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఈ ఖాతాల ఫ్రీజ్‌ను ఎత్తివేయడానికి కోల్ కతా హైకోర్టు ఇటీవల నిరాకరించిన విషయం తెలిసిందే.

# ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో ఎంత నగదు ఉంచుకోవచ్చు?



**అమరావతి :** ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు తమ వద్ద ఎంత నగదు ఉంచుకోవచ్చనే అంశంపై త్వరలో ఒక స్పష్టమైన విధానాన్ని నిర్ణయించనున్నట్లు తమిళనాడు ప్రభుత్వం మదురై హైకోర్టుకు వెల్లడించింది. తిరునల్వేలి జిల్లా ముకుడల్ సబ్--రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న కాలా అనే మహిళ 2021లో విధుల్లో ఉన్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా అదనంగా రూ. 45,000 నగదు కలిగి ఉన్నారనే ఆరోపణపై కేసు నమోదైంది. దీనిపై ఆమెపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకున్నారు. కాగా ఆ క్రమశిక్షణా చర్యలను రద్దు చేయాలని కోరుతూ ఆమె మదురై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ పి. పుగళేంది.. ప్రభుత్వ ఉద్యోగులు ఆఫీసులో ఎంత నగదు తమ వద్ద ఉంచుకోవచ్చనే దానిపై ఒక స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు ప్రధాన న్యాయవాది స్పందిస్తూ, దీనిపై ప్రస్తుతం ప్రభుత్వంలో సంప్రదింపులు జరుగుతున్నాయని, త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామని, సమయం కావాలని కోరారు.

**ఏసీబీ నివేదికకు ఆదేశం :** ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలకమైన ప్రశ్నలు సంధించారు. గత 5 సంవత్సరాలలో తమిళనాడులోని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ (ఎన్ని దాడులు నిర్వహించింది? ఆ దాడుల్లో ఎంత నగదు స్వాధీనం చేసుకున్నారు? ఎన్ని కేసులు నమోదు చేశారు? ఆ కేసుల ప్రస్తుత స్థితి ఏమిటి? అనే వివరాలపై నివేదిక సమర్పించాలని అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్‌ను ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

# కెప్టెన్ స్మిట్ మచ్చార్‌కు సెల్యూట్: వైఎస్ జగన్

**తాడేపల్లి:** ఫ్లైదుబాయ్ విమాన కెప్టెన్ స్మిట్ మచ్చార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశంసలు కురిపించారు. ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు ఆయన అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని కొనియాడారు. ఫ్లైదుబాయ్ విమాన ఘటన విషయమై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా.. 'ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా కెప్టెన్ స్మిట్ మచ్చార్ ధైర్యంగా నిలిచారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, నిస్వార్థ సేవ ప్రశంసనీయమని అన్నారు. ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు ఆయన అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు.

## అంగన్వాడీ సహాయకులకు ఇండక్షన్ స్టవ్ వినియోగంపై అవగాహన



వేటపాలెం, అక్టోబర్ 1 (క్రైమ్ కౌంటర్): వేటపాలెం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ సహాయకులకు ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో వినియోగిస్తున్న ఇండక్షన్ స్టవ్ వాడే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సహాయకులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇండక్షన్ స్టవ్ వినియోగంపై ప్రత్యక్షంగా డెమోన్స్ట్రేషన్ చేసి చూపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సహాయకులు, ఆశా కార్యకర్త శ్రీదేవిని సన్మానించారు. బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తామని అంగన్వాడీ సహాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు కోమలి, జనరల్ సెక్రటరీ లావణ్య పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ సీడీపీఓ టి. ఝాన్సీ, అంగన్వాడీ సూపర్వైజర్లు, బీపీసీ, ఐటీసీ ఫినిష్ సొసైటీ ప్రతినిధి మంజూష, అంగన్వాడీ సహాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల ప్రమాద బీమా అందించిన భాష్యం



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు మండలం అబ్బరాజుపాలెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన టీడీపీ కార్యకర్త మోదుగుల శివారెడ్డి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా గురువారం అందజేశారు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా తెలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తే పార్టీకి బలం.. కార్యకర్త సంక్షేమమే పార్టీ లక్ష్యం అని తెలిపారు. ప్రమాద బీమాతో కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు రమేష్,75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరు రత్నకుమార్, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల డ్రైవర్లకు రోడ్డు భద్రతా పై దుర్గి ఎస్ఐ సూచనలు



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి పోలీస్ స్టేషన్ నందు దుర్గి ఎస్ఐ బి.గోపాల్ ఆధ్వర్యంలో దుర్గి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన స్కూల్ బస్సుల డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు మరియు సురక్షిత డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.గోపాల్ మాట్లాడుతూ స్కూల్ బస్సుల డ్రైవర్లు విధి నిర్వహణలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అతివేగం,నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం,సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాల విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. అలాగే వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,సీటు బెల్ట్ వినియోగించాలని, వాహనంలో విద్యార్థుల సంఖ్యకు మించి ఎక్కించుకోరాదని,వాహనాల ఫిట్‌నెస్ మరియు ఇతర భద్రతా ప్రమాణాలను క్రమం తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.గోపాల్ తెలిపారు. విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం,ప్రమాదాలను నివారిద్దాం అని ఎస్ఐ సూచించారు.

## పెన్షన్లు అందించిన గంగారావు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు గురువారం బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు అందించారు. గంగారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేస్తే కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరిదిద్దుతూ హామీలను నెరవేరుస్తూ ప్రజల ఆదరణ పొందిందని అన్నారు. మరోసారి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని గంగారావు పేర్కొన్నారు.

## పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జంగాల



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు, మరియు పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు తెదేపా గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జంగాల వరప్రసాద్ గురువారం అధికారులతో కలిసి 75 తాళ్లూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం అని, అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్ర దేశ్గా మార్చగల గొప్ప నాయకుడు దర్శనికుడు, అభివృద్ధి ప్రదాత చంద్రన్న లోకేష్ బాబుతోనే సాధ్యమన్నారు. మరల కూటమి ప్రభుత్వానికి మనమందరం అండగా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమం.

### మాచర్ల నియోజకవర్గ జర్నలిస్టులందరికీ ముఖ్య విజ్ఞప్తి.

క్రైం కౌంటర్ న్యూస్ పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా, మాచర్లలో జరగనున్న జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ శుక్రవారం ఉదయం 10:00 గంటలకు మాచర్లలో తప్పక హాజరు కావాలని మనవి. ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యా ధరణి మురళి గారి కేబుల్ ఆఫీస్‌అక్కడి నుంచి నిరసన కార్యక్రమం నిర్వహిస్తూ, ప్లకార్డులతో ర్యాలీగా వెళ్లి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం మన జర్నలిస్టుల కార్యక్రమం. కావున జర్నలిస్టులందరూ తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## మాచర్లలో పాఠశాల బస్సు డ్రైవర్లకు సూచనలు



క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల:నోముల నరసయ్య ముక్కుపుచ్చలారని చిన్నారులు జీవితం నీ చేతుల్లో ఉందన్న విషయాన్ని గమనించి బస్సులు నడపాలని ఎంవిఐ శేషి రెడ్డి,అర్బన్ సిఐ షేక్ నజీర్ బేగ్ సూచించారు. గురువారం పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలోని ఎంవిఐ కార్యాలయ ఆవరణలో ప్రైవేటు పాఠశాలల బస్సు డ్రైవర్లు,సిబ్బందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. చిన్నారులను ఎక్కించుకొని బస్సు దిగే సమయాలలో బస్సు చుట్టుపక్కల గమనించిన తర్వాతే బస్సులు ముందుకు పోవాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడపరాదని డ్రైవర్లకు సూచించారు.

## మహాత్మాగాంధీ శాస్త్రీ లకు ఘన నివాళులు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : అక్టోబర్ 2 మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా పెదకూరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో వారి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లు అర్పించారు. నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ వంటి ప్రముఖుల వ్యక్తులకు మహాత్మా గాంధీ స్ఫూర్తి అనడంలో ఎలాంటి సందేహం లేదని ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ తెలిపారు. అహింస సత్యాగ్రహం ఎంతటి శక్తివంతమైన ఆయుధాలో ప్రపంచానికి మహాత్ముడు చాటి చెప్పారు అన్నారు. స్వదేశీ వస్తువులు వాడకం, ఖద్దరు ధరించడం ,అంటరానితనం – అమానుషంఅని నిరసన తెలపడం, ఎలాంటి పదవులు కోరుకోకపోవడం ఆయన నుండి నేటి రాజకీయ నాయకులు నేర్చుకోవలసిన అంశాలు అన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి స్వతంత్ర భారతదేశానికి రెండవ ప్రధాని. రైల్వే శాఖ మంత్రిగా, హోం శాఖ మంత్రిగా పనిచేశారు నిజాయితీ ,నిరడంబరత పరిపాలన దక్షత, దేశభక్తి ఆయన జీవితం నుండి మనం నేర్చుకోవాలని రమణ తెలిపారు. శాస్త్రి హోమ్ మినిస్టర్ పదవి నిర్వహించిన సొంత ఇల్లు కూడా ఆయనకు లేనందున ఆయనను హోం మినిస్టర్–వితౌట్ హోం అని పిలుస్తారు అని తెలిపాఅని విద్యార్థులు వారి జీవితాల నుండి స్ఫూర్తిని పొందాలని ఉపాధ్యాయులు అన్నారు. పేదరిక నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, అంటరానితనం నిర్మూలించడం, కుటీర పరిశ్రమలు ప్రోత్సహించడం గాంధీ కన్న కలలు. జై జవాన్–జై కిసాన్ నినాదం” శాస్త్రి గారివే నని చెప్పారు. అక్టోబర్ 2 సెలవు కావున ముందస్తుగా వారికి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు .

## నరసరావుపేటలో నేడు ‘ఆంధ్ర అవార్డ్స్--2026’ పురస్కారాల ప్రదానోత్సవం.



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట– నరసరావుపేట పట్టణంలోని భువనచంద్ర టౌన్‌హాల్ నందు ఆంధ్ర అవార్డ్స్--2026 కార్యక్రమానికి ఎంపికైన వారికి పురస్కారాల బహూకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు నరసరావుపేట పురపాలక సంఘం వెల్లడించింది. అక్టోబర్ 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్,నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్. చదలవాడ అరవిందబాబు, కలెక్టర్ కృతిక శుక్ల,జాయింట్ కలెక్టర్ సంజనా శ్రీ హర్ష,పల్నాడు జిల్లా అధికారులు, తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని నరసరావుపేట పురపాలక సంఘం కమిషనర్ రమ్య కీర్తన పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## యువతే దేశ భవిష్యత్.

### నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలకు చేరాలి.

### ఎం.ఏ.ఎం కళాశాలలో ఘనంగా 'జెన్ జీ--యువత భవితకు భరోసా' కార్యక్రమం.



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట– స్థానిక కేసనపల్లి ఎం.ఏ.ఎం కళాశాలలో గురువారం నిర్వహించిన 'జెన్ జి--యువత భవితకు భరోసా' కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహంతో ఘనంగా కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఎమ్మెల్యే సమాధానాలు ఇచ్చారు. ప్రస్తుత కాలంలో యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలు,స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులు,అవకాశాలను విద్యార్థులకు వివరించారు. యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ పక్కురుద్దిన్, మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొని విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో మాట్లాడారు. ఎం.ఏ.ఎం సంస్థల చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు విద్యార్థులతో మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఎం.ఏ.ఎం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా:ఎం.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రవితేజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి పది కోట్లతో 83 రోడ్లు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు నియోజకవర్గంలో మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గురువారం తెలిపారు. పల్లె పండుగ 3.ఓలో భాగంగా నియోజకవర్గంలో 10 కోట్లతో చేపట్టనున్న 83 రోడ్లకు పెదకూరపాడు గ్రామంలో శంకుస్థాపన చేశారు. 27 మంది రైతులకు రెండు కోట్ల పంట రుణాల చెక్కులు అందజేశారు. రెండేళ్లలో నియోజకవర్గంలో 250 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు రమేష్, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరు రత్నకుమార్, వడ్లమూడి అప్పారావు, హంద్ర ప్రసాద్, మేదరమెట్ల సౌమిత్ చౌదరి, సరిపూడి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ హనుమంతరావు.

### పెండింగ్ కేసుల పరిష్కారం లో వేగం పెంచాలి - డిఎస్పి.



క్రైమ్ కౌంటర్ : చిలకలూరిపేట –వార్షిక తనిఖీలో భాగంగా నరసరావుపేట డిఎస్పి ఎం. హనుమంతరావు గురువారం చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి, వాటిపై నిబంధనల ప్రకారం వెంటనే చర్యలు చేపట్టాలని డీఎస్పీ సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని, విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని డీఎస్పీ హనుమంతరావు సిబ్బందికి సూచించారు.

## రైతు పంటను ప్రొక్లెయిన్ తో ధ్వంసం...

### ఏడు ఎకరాల జామాయిల్ నేలమట్టం

అక్టోబర్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్): మండలం లోని ఉప్పలపాడు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. లీజుకు తీసుకుని సాగు చేస్తున్న ఏడు ఎకరాల జామాయిల్ పంటను దుండగులు అర్ధరాత్రి ప్రొక్లెయిన్‌తో దున్నేసి ధ్వంసం చేశారు. దీంతో రైతు లబోదిబోమంటున్నాడు.

అసలేం జరిగింది...ఉప్పలపాడుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మద్దుల సత్యనారాయణ 14 నెలల క్రితం గుంటూరుకు చెందిన గంగినేని వెంకటేశ్వరరావు భార్య గంగినేని శైలజ నుంచి ఏడు ఎకరాల పొలాన్ని 10 ఏళ్ల పాటు లీజుకు తీసుకున్నారు. అప్పులు చేసి మరీ జామాయిల్ పంట వేసి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం పంట కాపుకు వచ్చి చేతికందే సమయంలో బుధవారం రాత్రి అదే గ్రామానికి చెందిన కొందరు ప్రొక్లెయిన్ తీసుకువచ్చి పంటను పూర్తిగా ధ్వంసం చేసినట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు.

రూ.25 లక్షల నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. ఈ ఘటనలో తనకు దాదాపు రూ.25 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని సత్యనారాయణ కన్నీటి పర్యంతమయ్యారు. లీజు డబ్బులు, ఎరువులు, మందులు, కూలీల ఖర్చులతో అప్పుల పాలయ్యానని వాపోయారు. ఎమ్మెల్యే స్పందించాలి 1983లో పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలో క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తున్నానని, 2012 సంవత్సరంలో గ్రామంలో 04 లక్షల రూపాయలు వెచ్చించి అన్న నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం కూడా స్థాపించటం జరిగిందని, గ్రామంలో పేదలకు అండగా ఉంటున్న తనకే ఇలా అన్యాయం జరిగితే సామాన్యుడి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇది పూర్తిగా కక్షపూరిత చర్యేనని ఆరోపించారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్, ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, పోలీసు, మరియు రెవెన్యూ అధికారులు స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# అధికారుల ఆదేశాలు బేఖాతారు

## కేవలం నోటీసులకే పరిమితమవుతున్న పంచాయతీ అధికారులు

## స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్న తీవ్ర అనుమానాలు

(రాజుపాలెం)( : క్రైమ్ కౌంటర్)( నాయక్) పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం గ్రామ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమ వెంచర్లు (లేఅవుట్లు) వెలుస్తున్నాయి. అక్రమ వెంచర్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ ( జెసి ) సంజనా శ్రీహర్ష పలుమార్లు ప్రెస్ మీట్లు పెట్టి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినప్పటికీ, స్థానిక రియల్టర్లు మాత్రం "మా దారి మాదే... మా పని మాదే" అన్న చందంగా పనులు కానిచ్చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు.

**జేసీ మాటలకూ విలువ లేదా?**

అక్రమ వెంచర్లు వేస్తున్న వారికి పంచాయతీ సెక్రటరీ కేవలం నోటీసులు ఇవ్వడానికే పరిమితం అవుతున్నారనే విమర్శలు బలంగా వినబడుతున్నాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా శ్రీహర్ష ఆదేశాల మేరకు ఎటువంటి పర్మిషన్ లేని అక్రమ వెంచర్లకు నోటీసులు అయితే ఇస్తున్నారు గానీ, క్షేత్రస్థాయిలో వెంచర్లు వేసే వాళ్ళు మాత్రం తమ పనిని ఆపకుండా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. జేసీ అంత కఠినంగా, సీరియస్‌గా హెచ్చరించినప్పటికీ రియాల్టర్లు కనీసం భయం లేకుండా పర్మిషన్లు తీసుకోకుండా ముందుకు వెళ్ళడం వెనుక ఉన్న బలమేంటోనని అందరిలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు దీని వెనుక ఉన్న మర్మమేమిటో అర్థం కాక స్థానిక ప్రజలు తీవ్ర అయోమయంలో మునిగిపోయారు. అక్రమ వెంచర్లు వేసే వారికి కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? పనులను అక్కడికక్కడే నిలిపివేసే హక్కు పంచాయతీ అధికారులకు



లేదా? అని స్థానికులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.

**ఎవరికీ పర్మిషన్ ఇవ్వలేదు:**

ఈ అక్రమ వెంచర్ల వ్యవహారంపై చౌటపాపాయపాలెం పంచాయతీ సెక్రటరీ సౌరమ్మను వివరణ కోరగా గ్రామ పరిధిలో వెంచర్లు వేయడానికి ఎవరికీ, ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. తమ దృష్టికి వచ్చిన అక్రమ వెంచర్ల నిర్వాహకులకు ఇప్పటికే నోటీసులు జారీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. జేసీ సంజనా శ్రీహర్ష ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ పనులు ఆపకపోవడంపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# పోష్ చట్టం--2013 పై విస్తృత అవగాహన కల్పించాలి- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ.



క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట- మహిళలు కార్యాలయాల్లో సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణంలో విధులు నిర్వహించేలా చూడడం ప్రతి సంస్థ బాధ్యత అని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గుర్రం జాషువా హాలులో గురువారం నిర్వహించిన పోష్ చట్టం--2013 అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కారం కోసం రూపొందించిన పోష్ చట్టంపై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల గౌరవం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ కార్యాలయాల్లో సమానత్వ వాతావరణాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు. కార్యాలయాల్లో అంతర్గత కమిటీలు సక్రమంగా పనిచేయకపోవడం విచారకరమన్నారు. కార్యాలయంలో వేధింపులకు గురైన వారు ధైర్యంగా బయటకు చెప్పగలిగే పరిస్థితులు ఆయా కార్యాలయాల్లో నెలకొనాలని ఆకాంక్షించారు. పని ప్రదేశాల్లో సురక్షితమైన వాతావరణం లేకపోతే మహిళలు ముందంజలో ఉండలేరని అన్నారు. అదేవిధంగా భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన కేంద్రీకృత డిజిటల్ వేదిక షీ బాక్స్ పోర్టల్ (లైంగిక వేధింపుల ఎలక్ట్రానిక్ బాక్స్)ద్వారా లైంగిక వేధింపుల ఫిర్యాదులను నమోదు చేయడానికి, పర్యవేక్షించడానికి అవకాశం ఉందన్నారు. వేధింపులకు గురైన మహిళలు భయాన్ని వీడి ముందుకు వస్తే మహిళా కమీషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ అడ్వైజరీ సభ్యురాలు సూయజ్, జిల్లా రెవెన్యూ అధికారి అద్దయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్.నాగ మల్లేశ్వరి, ప్రకృతి వ్యవసాయ అధికారిని అమల కుమారి పాల్గొని పోష్ చట్టం అమలు, మహిళల హక్కులు, భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్లపై పల్నాడు ఎస్పీ నిఘా..

## విధుల్లో అలసత్వానికి చోటు లేదు-ఎస్పి. జగదీష్ ఆదహళ్లి.

## వరుస ఆకస్మిక తనిఖీలతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం.

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –పల్నాడు జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ జగదీష్ ఆదహళ్లి జిల్లాలోని పోలీస్‌స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించారు. నరసరావుపేట డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లను వరుసగా ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, పోలీసు సిబ్బంది పనితీరు, స్టేషన్ నిర్వహణ, కేసుల దర్యాప్తు తీరును స్వయంగా పరిశీలిస్తున్నారు. ఇటీవల నకరికల్లు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ స్టేషన్‌లోని పలు రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి కేసుల దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల పరిస్థితిపై ఆరా తీశారు. రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, పోలింగ్ కేంద్రాల భద్రతపై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.

అదేవిధంగా గురువారం రొంపిచర్ల పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ జగదీష్ ఆదహళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, కేసుల వివరాలను పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమస్యలను చట్టపరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా వ్యవహరిస్తూ, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎస్పి వెంట రూరల్ సిఐ ఎంవి.సుబ్బారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కొత్త ఎస్పీ వరుస ఆకస్మిక తనిఖీలతో పోలీస్‌స్టేషన్లలో క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా తెలుసుకుంటుండటంతో పోలీసు సిబ్బందిలో అప్రమత్తత పెరిగింది. అదేవిధంగా జిల్లాలోని అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపి పల్నాడు





జిల్లాను ప్రశాంతమైన నేర రహిత జిల్లాగా తీర్చి దిద్దుతారని పల్నాడు జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2".Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.




PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 283 ప్రకాశం, శుక్రవారం 02- 10 - 2026 పేజీలు : 4 వెల. 2





## కక్షసాధింపు చర్యలను నిలిపివేయాలి..



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**చలో విజయవాడ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులపై విధించిన అక్రమ సస్పెన్షన్లు, అక్రమ కేసులపై పట్టణంలోనే అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద పట్టణ, వార్డు సచివాలయ ఉద్యోగస్తులు తీవ్ర నిరసన తెలియజేశారు. సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, నిరసనలో పాల్గొన్న ఉద్యోగులందరూ ముక్త కంఠంతో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్ లు కోసం చలో విజయవాడ ర్యాలీ లో పాల్గొంటే మాపై పోలీసులను బనాయించి అక్రమంగా కేసులు పెట్టీ భయబ్రాంతులకు గురిచేయడం న్యాయం కాదని వారు అన్నారు. అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించాలి అని, అక్రమ సస్పెన్షన్లను ఎటువంటి షరతులు లేకుండా రద్దు చేయాలి అని, సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి అని, ఉద్యోగులపై వేధింపులు, కక్షసాధింపు చర్యలను నిలిపివేయాలి అని, సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం అని తదితర డిమాండ్లను నెరవేరేంతవరకు మా పోరాటం ఆగదని వారు అన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగుల జోలికి వస్తె ఎలా వుంటుందో గత జగన్ ప్రభుత్వం రుచి చూసిందని, అదే బాటలో కూటమి ప్రభుత్వం నడిస్తే ఉద్యోగుల సత్తా ఏమిటో చూస్తుందని ఆయన అన్నారు. ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేది సచివాలయ ఉద్యోగులని వారికి రాజకీయ పార్టీలకు అంటగడుతూ వారిని ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ కన్వీనర్ నేతి మహేశ్వర రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రతి ఒక్కరు తమ హక్కులను తెలియపరిచేందుకు నిరసన చేసే హక్కు ఉందని, దానిని అడ్డుకొనే హక్కు ఎవరికి లేదని ఆయన అన్నారు. దేశంలో భారత రాజ్యాంగం అమలు కావడం లేదని, ఎవరు అధికారంలో ఉంటే వారు కొత్త రాజ్యాంగాని ఏర్పాటు చేసుకొని ఉద్యోగులను, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉద్యోగుల న్యాయమైన హక్కులను పరిరక్షించడంలో ముందుండి పోరాడతానని ఆయన అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెన పల్లి శ్రీను మాట్లాడుతూ ఉద్యోగులకు, కార్మికులకు ఏ సమస్య వచ్చినా సి ఐ టి యు ముందుండి పోరాడుతుందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరమయ్యేలా చూసే విధులలో ఉండేది ఉద్యోగులేనని, అలాంటి ఉద్యోగులు సైతం తమ హక్కులను కాపాడుకునేందుకు రోడ్డెక్కుతున్నారంటే ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎప్పుడు ప్రజలలో ఉండే సచివాలయం ఉద్యోగస్తులు ప్రజలను కలుపుకొని వారి ఉద్యమం తీవ్రతను చేయాలని ఆయన కోరారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేరేంత వరకు సిఐటియు వారి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎర్రంశెట్టి ఆనందమోహన్, సామాజికవేత్త పాలేటి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్ ఎ గౌస్, కందుకూరు వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ కే వీరయ్య, జనరల్ సెక్రెటరీ ఏ రాంబాబు, శ్రీహరి, సచివాలయ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం మండలం రాయవరంలో గురుకులం విద్యార్థులకు పరుపుల పంపిణీ



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా.....**డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులకు పరుపుల పంపిణీ

విద్యార్థులకు పరుపులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, ఎమ్మెల్యే

గురుకులం విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్న కలెక్టర్

విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచన

మంచి మార్కులు సాధిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు పిలుపు

ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచన

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచన

భవిష్యత్తులో పైలట్లు, శాస్త్రవేత్తలు, కలెక్టర్లు, ఎస్పీలు, ఆస్ట్రోనాట్స్‌గా ఎదగాలని ఆకాంక్ష

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కష్టపడి పనిచేయాలని కలెక్టర్ పిలుపు..

## పెద్దవడుగూరు మండలంలో ఘనంగా ‘పల్లె పండుగ 3.0’ ప్రారంభం

### రూ. 2.56 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి





**పెద్దవడుగూరు, అక్టోబర్ 01 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ‘పల్లె పండుగ 3.౦’ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా మండలంలోని పి. కొట్టాలపల్లి, చిన్నవడుగూరు, పెద్దవడుగూరు మరియు మిడుతూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సుమారు రూ. 50 లక్షల అంచనా వ్యయంతో గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, గోకులం షెడ్లు అలాగే కల్వర్టు నిర్మాణ పనులకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మొత్తంగా పెద్దవడుగూరు మండలంలోని వివిధ గ్రామాలలో రూ. 2 కోట్ల 56 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభమైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల సర్వముఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి అనుచరులు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చిపాల్గొన్నారు....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....**గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , చేతుల మీదుగా “స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ మున్సిపాలిటీలు” అవార్డును అందుకోనున్న గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఇ వి రమణబాబు

గిద్దలూరు:

పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ మరియు మెరుగైన పారిశుధ్య విధానాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గిద్దలూరు పురపాలక సంఘానికి “స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ మున్సిపాలిటీలు” ప్రతిష్ఠాత్మక పురస్కారం వరించింది. ఈ అవార్డును గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ ఈ. వి. రమణ బాబు 02;10;2026 తేదీ విజయవాడలోని ూ1 జశీఅజవత్‌ఱశీఅ నందు జరగనున్న కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు , చేతుల మీదుగా అందుకోనున్నారు....

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం ..ప్రజారోగ్య రక్షణ కోసమే:కమిషనర్ మయూర్ అశోక్

**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01::** నగరంలో ప్రజారోగ్య, పర్యావరణ పరిరక్షణ కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగం నిషేధించామని, అందుకు నగర ప్రజలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు సహకరించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే తీవ్ర నష్టాలు, నిషేధంపై జిఎంసి నుండి తీసుకోవాల్సిన చర్యలు, మరియు ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయ వస్తువులను అందుబాటులో ఉంచడంపై యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (యూఎన్ఈపీ) ఆధ్వర్యంలో గురువారం గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజారోగ్య అధికారులకు అవగాహన వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రమాదంపై విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్గించడానికి “ఇండియా–నార్వే మెరైన్ పొల్యూషన్ ఇనిషియేటివ్” వారి యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (యుఎన్ఈపీ), గుంటూరు నగరపాలక సంస్థ సంయుక్తంగా కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే వార్డ్ ల వారీగా ప్రత్యేక బృందాలు ప్రతి రోజు పర్యవేక్షణ చేసి, నిషేదం ఉల్లంఘన చేసే వారిపై స్వచ్ఛ యాప్ ద్వారా ఫైన్స్ ని విధించడం చేస్తున్నామన్నారు. విభాగాధిపతులతో సహా తాము కూడా క్షేత్ర స్థాయిలో నిషేదం అమలుపై ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను యుఎన్ఈపీ ప్రతినిధి డాక్టర్ సుమిత్ శర్మ ఆన్ లైన్ లో ప్రారంభ ఉపన్యాసంతో ప్రారంభించగా, అనంతరం యుఎన్ఈపీకి చెందిన కౌశిక్ చంద్రశేఖర్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను, సమస్యను పరిష్కరించడానికి ఉన్న సుస్థిర ప్రత్యామ్నాయ మార్గాలను వివరించారు.

## మార్కాపురం పట్టణ శివార్లలోని చెరువుకట్ట వద్ద ఉన్న ఓ ప్రైవేటు వెంచర్ సమీపంలో చిరుతపులి సంచారం కలకలం...



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....**గత 3 రోజులుగా చిరుతపులి తిరుగుతోందని తెలిపిన పశువుల కాపరులు...

చెరువు శివారు ప్రాంతంలో తనకు అతి దగ్గరగా చిరుతపులి వెళ్లడాన్ని తాను చూశానన్న పశువుల కాపరి...

చిరుతపులి సంచారం విషయం అటవీ అధికారులకు తెలుపగా ఆ ప్రాంతంలో పాదముద్రల కోసం పరిశీలిస్తున్నామని తెలిపిన అధికారులు...

## ఎన్టీఆర్ పెన్షన్లతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా ఇస్తున్న కూటమి ప్రభుత్వం :::: బైరెడ్డి, దారపనేని



**పామూరు, అక్టోబర్ 1, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)**ఎన్టీఆర్ పెన్షన్లతో పేద, మధ్యతరగతి, వృద్ధాప్య కుటుంబాలకు ఎంతో భరోసాను ఇస్తున్నాయని కనిగిరి శాసనసభ్యులు అభివృద్ధి ప్రధాత, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలతో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను బైరెడ్డి, దారపనేని పంపిణీ చేశారు. దేశంలోనే పేద, మధ్యతరగతి, వృద్ధాప్య పెన్షన్లు ప్రతినెల 1వ తేదీన 4000 రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అని బైరెడ్డి, దారపనేని ప్రశంసించారు. ఈ పెన్షన్ల కార్యక్రమంలో వగ్గంపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగిరెడ్డి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి (తుఫాన్) పంచాయితీ కార్యదర్శి హరినారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ జి లక్ష్మీరెడ్డి, ఏఎన్ఎం మునీషా బేగం, ముక్కు తిరుపతయ్య, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కస్తూరిబా విద్యాలయం విద్యా కమిటీ చైర్మన్‌గా కటకం శారద హరీష్



**పామూరు, అక్టోబరు 1, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)** పామూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యా కమిటీ చైర్మన్‌గా కటకం శారద హరీష్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ కటకం సజన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో కస్తూరిబా విద్యాలయ విద్యా కమిటీ చైర్మన్‌గా ఎన్నికైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, అవసరమైన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో చైర్మన్‌గా ఎన్నుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలనిసూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో కూటమినేతల హడావుడి

### ఎన్నికల కోడ్ వస్తుందని శంకుస్థాపనలు, వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శ,



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....**రాష్ట్రంలోని కూటమి పార్టీలు ఎల్లప్పుడూ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తూనే ఉన్నాయని వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో హడావిడిగా వివిధ పట్టణాలలో గ్రామాలలో కొత్త పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని ఆక్షేపించారు. కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఈ పనులు ప్రారంభిస్తున్నారని కూటమినేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశం ఉంటే కూటమి పార్టీ నేతలు ఎప్పుడో ఈ పనులను ప్రారంభించి ఉండేవారని ఆయన వెల్లడించారు. ఎంత చూసినా రాజకీయ లబ్ధి కోసమే కూటమి పార్టీ నేతల ప్రయత్నాలు అని ఆయన విమర్శించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్ని హడావుడి శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ప్రజలు నమ్మరని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలను ఓడించి వైసిపికి పట్టంకట్టి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్ట మసకబారుతోందని, రాష్ట్రంలోనూ దాని ప్రభావం రోజురోజుకు పెరుగుతోందని ఆయన గుర్తు చేశాడు. ఎన్ని పాటలు ఎన్ని ప్రయత్నాలు చేసినా వచ్చే స్థానికల సంస్థ ఎన్నికల్లో వైసీపీ గెలుపు ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాతఖాయమని, కూటమి పార్టీలు తట్టా బుట్టే సర్దుకోక తప్పదని ఆయన జోస్యం చెప్పారు......

## ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను పరిరక్షించి, మౌలిక సదుపాయాలు కల్పించాలి



**క్రైమ్ కౌంటర్ న్యూస్: కొలిమిగుండ్ల** కొలిమిగుండ్ల: ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను పరిరక్షించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ మిషన్ జాతీయ చైర్మన్ ఆర్. కొలిమిగుండ్ల మండలంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ పరిసరాల్లో పేరుకుపోయిన కంప చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించి, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, హాల్‌కు అవసరమైన విద్యుత్ లైట్లు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రజా అవసరాలకు ఉపయోగపడే సామాజిక వేదికగా ఉండటంతో, దాని భవనం మరియు పరిసరాలను గ్రామపంచాయతీ అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించి పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులు మరియు ఎంపీడీవో తగిన చర్యలు తీసుకుని, కమ్యూనిటీ హాల్‌ను వినియోగానికి అనుకూలంగా తీర్చిదిద్దాలని ఆర్. కంబగిరి స్వామి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ/స్థానిక సంస్థల ఆస్తులను సంరక్షించడం, పారిశుద్ధ్యం మరియు మౌలిక సదుపాయాలు కల్పించడం సంబంధిత అధికారుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ సమాజానికి చెందిన ప్రజలకు కమ్యూనిటీ హాల్ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారూ

## ఎన్టీఆర్ పెన్షన్లతో మధ్యతరగతి కుటుంబాలకు భరోసా మంద విజయ్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కొలిమిగుండ్ల** మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల 45వ వార్డులో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా ఈనెల ఒకటో తారీఖున గురువారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి హైకోర్టు న్యాయవాది మంద విజయ్ పాల్గొన్నారు అనంతరం పెన్షన్దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ ఎస్. ఎస్సీ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మంద చిన్న వెంకటేశు మరియు ప్రతాపు పెన్షన్దారులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ పెన్షన్లతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా .. ఆకుపాటి వెంకటేష్




**పామూరు, అక్టోబర్ 1, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)** ఎన్టీఆర్ పెన్షన్లతో పేద, మధ్యతరగతి, వృద్ధాప్య కుటుంబాలకు ఎంతో భరోసాను ఇస్తున్నాయని కనిగిరి శాసనసభ్యులు అభివృద్ధి ప్రధాత, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలతో మామూలు రెండవ ఎంపీటీసీ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ గురువారం పామూరు అంకాలమ్మ వీధిలో పంపిణీ చేశారు. దేశంలోనే పేద, మధ్యతరగతి, వృద్ధాప్య పెన్షన్లు ప్రతినెల 1వ తేదీన 4000 రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఎస్ సభ్యులు ఇండ్ల నరసింహారావు,, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన డిఎస్పీ యు.నాగరాజు ,ని సన్మానించిన మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....**మార్కాపురం పట్టణంలోని స్థానిక డిఎస్పీ ,కార్యాలయం నందు మార్కాపురం డిఎస్పీగా పదవి విరమణ పొందిన యు.నాగరాజు ,ని కలసిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , ఆయనకు శాలువాతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ హోదాల్లో. విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది అభినందనపూర్వకంగా ఉద్యోగ విరమణ చేయడం హర్షదాయకం అన్నారు. భావి జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.....

## రాష్ట్ర స్థాయి బాలుర బాలికలు ఎంపిక



**సింగరాయకొండ క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**14 , 17, 19 సంవత్సరాల వయసులోపు బాలురు బాలికలకు రెజ్లింగ్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ జరిగాయి. సెలక్షన్స్ లో గెలుపొందిన వారు 10, 11, 12 తేదీల్లో పల్నాడు జిల్లా కారంపూడి లో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీలు ఏం.రాజ్యలక్ష్మి పి. శివ శంకర్లు తెలిపారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**మార్కాపురం నూతన డిఎస్పీగా నిమ్మగడ్డ సత్యనారాయణ నియామకం.....

## పలు కార్యక్రమాలకు హాజరైన కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్ ఎన్. కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజశేఖర్ వివాహం అనంతరం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున నూతన వధూవరులకు శుభాకాంక్షలను తెలియ జేశారు. అనంతరం ఎన్. కొత్తపల్లి గ్రామానికి చెందిన సంతమూర్తి గారికి చంద్రన్న బీమా పథకం కింద రూ.5 లక్షల చెక్కును అంద జేశారు అనంతరం అదే గ్రామ సచివాలయం పరిధిలో రైతులకు ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారుఅనంతరం అదే గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## మోదీ 25 ఏళ్ల ప్రజాపాలన స్ఫూర్తితో యాత్ర: కావలి ఎమ్మెల్యే



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైం కౌంటర్ ప్రతినిధి**,ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రజాప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి నుంచి వారణాసి (కాశీ) వరకు చేపట్టిన ప్రతిష్టాత్మక "సేవా సంకల్ప్ యాత్ర" బైక్ ర్యాలీ గురువారం కావలి పట్టణానికి చేరుకుంది. ఈ యాత్రకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

పట్టణంలోని నావీఖ కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఊపి బైక్ ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొని కార్యకర్తలలో, యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.శ్రీపవిత్ర తిరుపతి అలిపిరి పాదాల చెంత ప్రారంభమైన ఈ యాత్రలో తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ , కూటమికి చెందిన 25 మంది ప్రతినిధులు బైకర్లుగా ఎంతో అంకితభావంతో పాల్గొంటున్నారని కొనియాడారు. ఈ యాత్ర అక్టోబర్ 8 నాటికి కాశీకి చేరుకుంటుందని తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ అందిస్తున్న సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, మోదీ 25 ఏళ్ల నిస్వార్థ ప్రజాసేవను చాటిచెప్పడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ కమిటీ నాయకులు, టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు, కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

## లబ్ధిదారులకు పింఛన్లు అందజేత



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్ర రోడ్డులో పేదల సేవలో 2.0 లో భాగంగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి కుప్పం మున్సిపాలిటీ నాయకులతో కలిసి పింఛన్లను అంద జేశారు.

## మహిళ హత్య



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైం కౌంటర్ ప్రతినిధి**,తుఫాన్ నగర్‌లో మహిళ హత్య వార్త తెలియగానే ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఘటన స్థలానికి వెళ్ళారు.దారుణ హత్యకు గురైన పొంగులూరి విజయలక్ష్మి(68) మృతదేహాన్ని ఆయన సందర్శించారు.బాధితుల నివాసంలో స్థానిక పోలీసులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.మహిళ హత్య, నగల చోరీ ఘటనపై తీవ్ర ఆగ్రహం, దిగ్భ్రాంతి ఆయన వ్యక్తం చేశారు.కావలి ప్రజల జోలికి వస్తే సహించేది లేదని,శాంతిభద్రతల విషయంలో ఆయన ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు బాధితురాలు విజయలక్ష్మి కుటుంబానికిఅన్ని విధాలా అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

# పోలీసుల అనుచిత ప్రవర్తనను బార్ నిరసన బార్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు

**సింగరాయకొండ క్రైం కౌంటర్ ప్రతినిధి** విజయవాడ బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులైన లెనిన్ వి. కిరణ్ కుమార్ పై విజయవాడ పోలీసుల అనుచిత ప్రవర్తనను నిరసిస్తూ సింగరాయకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సింగరాయకొండ కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ, న్యాయవాదులు తమ వృత్తి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు, వారి భద్రతకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టం అవసరాన్ని వివరించారు. న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు, విధి నిర్వహణకు ఆటంకం కలిగించే ఘటనలను అరికట్టేందుకు తగిన రక్షణ చర్యలను తీసుకోవాలని కోరారు. అదేవిధంగా విజయవాడ సంఘటనలో న్యాయవాదులపై నమోదు చేసిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా న్యాయవాదుల పట్ల మహిళా పోలీసుల సమక్షం లేకుండా పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.మహిళా న్యాయవాదుల హక్కులు, గౌరవం, భద్రతను



కాపాడేందుకు సింగరాయకొండ బార్ అసోసియేషన్ ఎల్లప్పుడూ న్యాయవాదులకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో సింగరాయకొండ బార్ అసోసియేషన్ కార్యదర్శి బక్కమంతల వెంకటేశ్వర్లు,న్యాయవాదులు రాఘవేంద్ర, సురేష్,శ్రీనివాసులు,పంతగానివెంకటేశ్వర్లు,నాగరాజు, కోదండపాణి, హర్ష,మహిళా న్యాయవాదులు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





navyandhranvhss@gmail.com
D.నెం:256
నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి
డోర్ నెం.6/40, పరమటిపాలెం, లెనిన్ భవన్ రోడ్, పొదిలి - 523 240
ప్రకాశం జిల్లా
ముల్లా. మదార్‌వలి, జిల్లా అధ్యక్షులు
9912189876
Date 01-10-2026

పత్రికా ప్రకటన

ప్రకాశం జిల్లాలో ఇచ్చే సదరం సర్టిఫికెట్‌లలో అవకతవకలకు పాల్పడుతున్న రిమ్స్ వైద్యశాల న్యూరో సర్జన్ డాక్టర్. సామజాల హరి పై జరుగుతున్న విచారణకు వచ్చిన దివ్యాంగులకు విచారణ కమిటీ సభ్యులు డాక్టర్ మస్తాన్ భాష తోపాటు మరికొంతమంది విచారణ జరిగే చోటు నుంచి వెళ్లిపోవాలని ఎందుకు వచ్చారు అని అడుగుతున్నారు. ఇదంతా చూస్తుంటే రిమ్స్ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. మాణిక్యరావు గారు పకడ్బందీగా ప్లాన్ చేసి తూతూ మంత్రంగా విచారణ జరిపి సంబంధిత డాక్టర్‌ను రక్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టుగా అనిపిస్తుంది. సభ్య సమాజం తలదించుకునే విధంగా వైద్య పరీక్షలకు హాజరైన దివ్యాంగుల పట్ల చులకనగా, అసభ్యకరంగా దూషించటం "దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ఉల్లంఘనే" డబ్బులు తీసుకొని అనర్హులకు సదరం సర్టిఫికెట్లను జారీ చేస్తూ అర్హులను రిజెక్ట్ చేస్తున్న డాక్టర్ హరి పై శాఖ పరమైన విచారణతో పాటు విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్స్ డిపార్ట్మెంట్ వారి చేత విచారణ చేపించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా. మదర్ వలి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

ఇట్లు
తమ విధేయులు.
M. Madarvali
(ముల్లా మదర్ వలి)
ఆధార్ నెం.6595 1629 3673
సెల్ నెం. 9912189876
PRESIDENT
Navyandhra Divyandhra Seva Samithi
PODILI - 523 240.
Prakasam Dist. A.P



**క్రైమ్ కౌంటర్ న్యూస్ .... ప్రకాశం జిల్లా....**ప్రకాశం జిల్లాలో ఇచ్చే సదరం సర్టిఫికెట్ లలో అవకతవకలకు పాల్పడుతున్న రిమ్స్ వైద్యశాల న్యూరో సర్జన్ డాక్టర్. సామజాల. హరి పై జరుగుతున్న విచారణకు వచ్చిన దివ్యాంగులకు విచారణ కమిటీ సభ్యులు డాక్టర్. మస్తాన్ భాష తోపాటు మరికొంతమంది విచారణ జరిగే చోటు నుంచి వెళ్లిపోవాలని ఎందుకు వచ్చారు అని అడుగుతున్నారు. ఇదంతా చూస్తుంటే రిమ్స్ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఎస్. మాణిక్యరావు గారు పకడ్బందీగా ప్లాన్ చేసి తూతూ మంత్రంగా విచారణ జరిపి సంబంధిత డాక్టర్ ను రక్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టుగా అనిపిస్తుంది సభ్య సమాజం తలదించుకునే విధంగా వైద్య పరీక్షలకు హాజరైన దివ్యాంగుల పట్ల చులకనగా, అసభ్యకరంగా దూషించటం "దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ఉల్లంఘనే" డబ్బులు తీసుకొని అనర్హులకు సదరం సర్టిఫికెట్లను జారీ చేస్తూ అర్హులను రిజెక్ట్ చేస్తున్న డాక్టర్. వా. హరి సహాయకుడు పల్లె పోగు. అంకారావు పై శాఖ పరమైన విచారణతో పాటు విజిలెన్స్ ఢ ఎన్ఫోర్స్మెంట్స్ డిపార్ట్మెంట్ వారి చేత విచారణ చేపించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా. మదర్ వలి ఒక ప్రకటనలో తెలియపరిచారు...

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల క్రీడా మైదానం ప్రక్షాళన





**క్రైమ్ కౌంటర్ న్యూస్......మార్కాపురం జిల్లా.....**కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య నేత వాఅ. తన్నీరు బాల రంగారావు ఆర్థిక సౌజన్యంతో చిల్ల చెట్లతో నిండి అపరిశుభ్రంగా ఉన్న కళాశాల క్రీడా మైదానాన్ని జేసీబీ యంత్రం సహాయంతో ప్రక్షాళన చేయడం జరిగింది...ముఖ్యంగా ఆర్.సి.యం చర్చి వైపు ఆద్వానంగా ఉన్న ప్రాంతాన్ని శుభ్రపరచి, చెట్లను నాటి రాబోవు రోజులలో చిన్న పిల్లలు ఆడుకునేందుకు పార్క్ లాగా తయారు చేయనున్నట్టు బాల రంగారావు తెలిపారు...ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మాజీ జడ్పీటీసీ సయ్యద్. జాకీర్ హుస్సేన్, కార్యదర్శి అడ్వకేట్ మొఘల్ మహబూబ్ బేగ్, సెల్ పేర్లి గుండయ్య, హజరత్ గూడెం మాజీ సర్పంచ్ మహబూబ్ పీరా, ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంపంగి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని పర్యవేక్షించడం జరిగింది....

# పేదలకు సహాయ సహకారాలను అందించాలి -కలెక్టర్ రాజాబాబు

**ఒంగోలు కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి**,పి4 కార్యక్రమం ద్వారా సమాజంలో అసమానతలు తొలగించే విధంగా అన్ని రకాలుగా స్థిరపడినవారు పేదలకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని పి రాజబాబు పేర్కొన్నారు. చాకలి పాలెం, మద్దిపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను స్థానిక శాసన సభ్యులు విజయ కుమార్ తో కలిసి కలెక్టర్ పి.రాజాబాబు గురువారంఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పేదల సేవలో -2.శీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్జీ దారుల నుండి సుమారు 82 అర్జీలను స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల యొక్క అవసరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతినెలా మొదటి తారీకు లేదా మొదటి తారీకు ప్రభుత్వ సెలవు దినం అయితే ముందు రోజు గానే పింఛన్లు పంపిణీ తో పాటు ప్రజా సేవలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రజా సేవలో కార్యక్రమం ఇక్కడి నుంచే మొదలుపెట్టడం జరిగింది అన్నారు. ఇందులో భాగంగా సంక్షేమ శాఖల అధికారులు ఆయా శాఖల అభివృద్ధి పథకాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. గ్రామం తద్వారా మండలం రాష్ట్ర అభివృద్ధి జరిగే విధంగా చర్యలులను తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా మొత్తం మీద సుమారు రెండు లక్షల పదహారు వేల మందికి 94 కోట్ల మేర పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. వి బి జి రాంజీ కార్యక్రమం కింద 100 కోట్ల నిధులు నుండి 140 కోట్ల వరకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేయడం ద్వారా భూముల విలువలు పెరగడంతోపాటు అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ నియోజకవర్గంలో మూడు ప్రజా సమస్యల పరిష్కార వేదికల కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సమాజంలో బాగా పలు రకాలుగా ఎదిగిన వారు నేను సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారు అని ఆయన ఈ సందర్భంగా తెలియజేస్తూ పేదల కు తమ వంతు సహాయ సహకారాలను అందజేయాలని ఆయన కోరారు. పేదలకు చేసే సహాయం ఏదైనాను విద్య ,ఆర్థిక ఇతరములు సంబంధించి ఉంటాయని ఆయన పేర్కొన్నారు స్థానిక శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అభివృద్ధి సంక్షేమమని దాని ఫలితాలు ప్రతి పేదవానికి అందాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు



రహదారులు విస్తరణకై 20 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ మొత్తం మీద 110 కోట్ల మేర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సర్వీస్ రోడ్లు తారు రోడ్లు రోడ్లు ఏర్పాటు చేయుట ద్వారా రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరిగిందని భూముల విలువలు పెరిగాయని ఆయన అన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా 40 కోట్ల మేర సంవత్సరానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా చాలామంది పేదలకు వేదిక వచ్చిన నిమిత్తం నిధులు అందించడంజరిగిందన్నారు. ఆర్థికంగా ఎదిగిన వారు సమ సమాజ స్థాపన కోసం పేదలకు వితౌదికంగా తమ వంతు సహాయ సహకారాలు అందించినప్పుడు మనస్శాంతిగా ఉంటుందని ఆయన అన్నారు. తనవంతుగా స్మశాన వాటిక పేదల ఇంటి వసతి కోసం మూడు ఎకరాల స్థలాన్ని ఇవ్వడం జరుగుతున్నదని, స్మశాన వాటిక ఏర్పాటు జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మండల ప్రత్యేక అధికారి మాధురి, ఈడీ బీసీ కార్పొరేషన్ వెంకటేశ్వరరావు, డిపిఓ అనుపమ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ, వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు తో కలిసి సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని ఒంగోలు కలెక్టర్ వద్ద కాంగ్రెస్ నిరసన

### ఓట్ల దొంగ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్







**క్రైమ్ కౌంటర్ న్యూస్.....ప్రకాశం జిల్లా.....** భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ ఈరోజు ఒంగోలు కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పతాకాలను చేబుని ఓట్ల దొంగ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలనే నినాదాలు తో కూడిన ప్లేకార్డులతో అంబేద్కర్ విగ్రహం నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం, చర్చి సెంటర్, కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ వద్ద బయటాయించి పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ముసుగులో ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించడం దుర్మార్గ మైన చర్యని, దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల పైచిలుకు ఓట్లను తొలగించారని, అలాగే ఆంధ్రప్రదేశ్లో దాదాపు 89 లక్షల ఓట్లను తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఈ విషయాన్ని బయటపెట్టిన ఇండియన్ ఎక్స్ప్రెస్ జర్నలిస్టు చరిత చోప్రో ని అభినందిస్తున్నామని సైదా అన్నారు. గత రెండు సంవత్సరాలుగా రాహుల్ గాంధీ వివిఎంలు ట్యాంపరింగ్ జరుగుతున్నాయని, బ్యాలెట్ ల ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారని సైదా అన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ ఓట్ చోరీ ద్వారానే గత 14 సంవత్సరాలుగా మోడీ పరిపాలిస్తున్నారని వారు దుయ్యబట్టారు మోడీ దిగిపోయే రోజు దగ్గర్లోనే ఉందని వారు ఇరువురు అన్నారు.

ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ జ్ఞానేశ్వర్ పదవీకాలంలోనే 14 పర్యాయాలు సహా ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు చెప్పిన వారి మాటను పెడచెవిన పెట్టి ఎన్నికల సంస్కరణల పేరుతో బిజెపికి మేలు కూర్చే పనులు చేపట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్, రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు సయ్యద్ రఫీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, షేక్ రసూల్, వేణుగోపాల్ రాజు, గోరంట్ల కోటేశ్వరరావు, పిల్లి వెంకటేశ్వర రెడ్డి, బుజ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఇరిగినేని వెంకట నరసయ్య, పైనశీ మధు, షేక్ రవూఫ్, జీవయ్య, శ్రీనివాసరాజు, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్ష ,ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు చందు నాయక్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొప్పోలు సుబ్బారావు, ఉంగరాల శ్రీనివాసరావు, పొదిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే వరప్రసాద్ బాబు, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, యువజన నాయకుడు వెంకట్, కోటిరెడ్డి, ప్రసాద్, ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.....

# పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపు ఎమ్మెల్యే ఇంటూరి

**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,**ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా లింగసముద్రం మండలం మాలకొండరాయుని పాలెం పంచాయితీలోని ముక్తేశ్వరం గ్రామంలో పలువురు వృద్ధులు, వికలాంగులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం పల్లె పండుగ 3.0 ద్వారా ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించి పోయే సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, స్మశానానికి కొత్తగా నిర్మించిన గ్రావెల్ రోడ్లను పరిశీలించారు. స్మశానానికి ఫెన్సింగ్, లోపల బోరు త్వరగా ఏర్పాటు చేయించాలని ఎంపీడీవోను ఆదేశించారుత్వరలో ముక్తేశ్వరం నుంచి వలేటివారిపాలెం వరకు రూ 20 లక్షలతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. తాగునీరు, వీధిలైట్ల సమస్యలను వారంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అ విశ్వనాధపురం నుంచి గంగపాలెం మధ్య కొత్తగా తారురోడ్డు పనులు త్వరలో మొదలవుతాయని చెప్పారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాలలో రోడ్ల పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని రోడ్లను బాగు చేశామన్నారు. నియోజకవర్గంలో మోస్ట్ సీనియర్ అని చెప్పుకుంటున్న కొందరు, వీటి గురించి ఎందుకు పట్టించుకోలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు హామీ ఇచ్చినట్లుగా, అధికారంలోకి రాగానే వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు 6వేలు, శాశ్వత దివ్యాంగులకు 15వేల చొప్పున పింఛన్ అందిస్తున్నారని చెప్పారు. పేదల సంతోషం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బ్యాంకుల ద్వారా అందుతున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, చక్కగా వ్యాపారాలను నిర్వహించుకుని లాభాలు పొందడమే



కాకుండా పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా, నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. ఈసారి పంచాయితీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ వంకాయలపాటి మాల్యాద్రి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మాధవరపు వెంకట్రావు, గ్రామ నాయకులు పొంకం బ్రహ్మయ్య, రమణయ్య, దేగా శ్రీను, మల్లిబోయిన నరసింహారావు, కొల్లిబోయిన మనోజ్, నరాల బాలకృష్ణ, నలగట్ల శ్రీను, బొల్లినేని నాగేశ్వరరావు, ఉన్నం వీరాస్వామి, సోంపల్లి మనోహర్, రాజారపు మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# సారస్వత నికేతనంలో వేటపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు





**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని వేటపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు స్థానిక సారస్వత నికేతనం గ్రంథాలయాన్ని సందర్శించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ సరోజిని ఆధ్వర్యంలో గాంధీజీ జీవిత చరిత్రపై వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు సారస్వత నికేతనాన్ని సందర్శించి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ క్లబ్' అధ్యక్షుడు, సీనియర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఉమ్మిటి వేణుగోపాలరావు విద్యార్థులకు గ్రంథాలయ ప్రాధాన్యతను వివరించారు. పుస్తకాలు, పిల్లల విభాగం, వార్తాపత్రికల పఠన విభాగం, పరిశోధన, రెఫరెన్స్ విభాగాలను పరిచయం చేశారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ ప్రతిపాదించిన పంచసూత్రాల స్ఫూర్తితో సారస్వత నికేతనం విజ్ఞాన కేంద్రంగా సేవలందిస్తోందని తెలిపారు.గ్రంథపాలకురాలు శ్రీవల్లి మాట్లాడుతూ కేవలం 100 పుస్తకాలతో ప్రారంభమైన గ్రంథాలయం నేడు లక్షకు పైగా పుస్తకాలతో విజ్ఞాన భాండాగారంగా ఎదిగిందన్నారు. అరుదైన తాళపత్ర గ్రంథాలు, పాత పత్రికల డిజిటలైజేషన్తో పాటు ఆన్లైన్ క్యాటలాగ్ రూపకల్పన దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.

# మహిళల స్వావలంబనకు మరో ముందడుగు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో జీరో పావర్టీ పి 4 కార్యక్రమంలో భాగంగా ఎం ఈ ఐ ఎల్ ఆధ్వర్యంలో రామకుప్పం మండలంలోని 20 మంది మహిళలకు 45 రోజుల పాటు టైలరింగ్ శిక్షణ అందించారు. ఎమ్మెల్సీ ప్రభుత్వ విఫ్ కుప్పం ఇంచార్జ్ కంచర్ల శ్రీకాంత్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాలతో పాటు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లను అంద జేశారు .నైపుణ్యంతో స్వయం ఉపాధి.. స్వయం ఉపాధితో స్వావలంబన.. మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# చలో విజయవాడ ధర్నా



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**చలో విజయవాడ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులపై విధించిన అక్రమ సస్పెన్షన్లు, అక్రమ కేసులపై పట్టణంలోనే అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద పట్టణ, వార్డు సచివాలయ ఉద్యోగస్తులు తీవ్ర నిరసన తెలియజేశారు. సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, నిరసనలో పాల్గొన్న ఉద్యోగులందరూ ముక్త కంఠంతో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్ లు కోసం చలో విజయవాడ ర్యాలీ లో పాల్గొంటే మాపై పోలీసులను బనాయించి అక్రమంగా కేసులు పెట్టీ భయభ్రాంతులకు గురిచేయడం న్యాయం కాదని వారు అన్నారు. అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించాలి అని, అక్రమ సస్పెన్షన్లను ఎటువంటి షరతులు లేకుండా రద్దు చేయాలి అని, సచివాలయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి అని, ఉద్యోగులపై వేధింపులు, కక్షసాధింపు చర్యలను నిలిపివేయాలి అని, సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం అని తదితర డిమాండ్లను నెరవేరేంతవరకు మా పోరాటం ఆగదని వారు అన్నారు.

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగుల జోలికి వస్తే ఎలా వుంటుందో గత జగన్ ప్రభుత్వం రుచి చూసిందని, అదే బాటలో కూటమి ప్రభుత్వం నడిస్తే ఉద్యోగుల సత్తా ఏమిటో చూస్తుందని ఆయన అన్నారు. ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేది సచివాలయ ఉద్యోగులని వారికి రాజకీయ పార్టీలకు అంటగడుతూ వారిని ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ కన్వీనర్ నేతి మహేశ్వర రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రతి ఒక్కరు తమ హక్కులను తెలియపరిచేందుకు నిరసన చేసే హక్కు ఉందని, దానిని అడ్డుకొనే హక్కు ఎవరికి లేదని ఆయన అన్నారు. దేశంలో భారత రాజ్యాంగం అమలు కావడం లేదని, ఎవరు అధికారంలో ఉంటే వారు కొత్త రాజ్యాంగాని ఏర్పాటు చేసుకొని ఉద్యోగులను, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉద్యోగుల న్యాయమైన హక్కులను పరిరక్షించడంలో ముందుండి పోరాడతానని ఆయన అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెన పల్లి శ్రీను మాట్లాడుతూ ఉద్యోగులకు, కార్మికులకు ఏ సమస్య వచ్చినా సి ఐ టి యు ముందుండి పోరాడుతుందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరమయ్యేలా చూసే విధులలో ఉండేది ఉద్యోగులేనని, అలాంటి ఉద్యోగులు సైతం తమ హక్కులను కాపాడుకునేందుకు రోడ్డెక్కుతున్నారంటే ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎప్పుడు ప్రజలలో ఉండే సచివాలయం ఉద్యోగస్తులు ప్రజలను కలుపుకొని వారి ఉద్యమం తీవ్రతను చేయాలని ఆయన కోరారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేరేంత వరకు సిఐటియు వారి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎర్రంశెట్టి ఆనందమోహన్, సామాజికవేత్త పాలేటి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్ ఎ గౌస్, కందుకూరు వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ కే వీరయ్య, జనరల్ సెక్రెటరీ ఏ రాంబాబు, శ్రీహరి, సచివాలయ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిటీ చైర్మన్గా లింగాల లక్ష్మయ్య

**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:**స్థానిక మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ కారంపూడి నందు మంగళవారం జరిగిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలలో లింగాల లక్ష్మయ్యను కమిటీ సభ్యులు పాఠశాల చైర్మన్గాను మరియు వైస్ చైర్మన్ గా నాదెండ్ల షఫీయా పర్వీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 296 క్రిష్ణా శుక్రవారం 02- 10 - 2026 పేజిలు : 4 వెల. 2







## మాచర్ల అభివృద్ధికి మరో కీలక ముందడుగు!



క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. నోముల నర్సయ్య పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలో రూ. 36 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి శంకుస్థాపకులు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు సభాధ్యక్షులుగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ గొట్టిపాటి రవికుమార్ శ్రీ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. అలాగే మాచర్ల నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ యెనుముల కేశవ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. మాచర్ల అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్న మాచర్ల.

## గాంధీ జయంతి సందర్భంగా మాంసపు దుకాణాలు బంద్.

**మాంసం దుకాణాలు తెరిస్తే కఠిన చర్యలు - కమిషనర్ పి శ్రీహరి బాబు.**



క్రైమ్ కౌంటర్ :చిలకలూరిపేట- నేడు గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణ మున్సిపల్ పరిధిలోని మాంసపు దుకాణాలు, మాంసాహారం విక్రయించే రెస్టారెంట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవకూడదని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసం విక్రయాలు నిలిపివేయాలని ఇప్పటికే సంబంధిత వ్యాపారులందరికీ ముందస్తు నోటీసులు అందజేశామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా దుకాణాలు తెరిచినా, మాంసం అమ్మకాలు చేపట్టినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గాంధీ జయంతి రోజున ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తూ..చా తప్పకుండా పాటించి మున్సిపల్ యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

## జాతీయ లేజర్ రన్ పోటీలకు సాయి, గాయత్రి ఎంపిక



పురుషోత్త పట్నం, అక్టోబర్ 01(క్రైం కౌంటర్ స్పోర్ట్స్ న్యూస్)చిలకలూరిపేట మండలంలోని పురుషోత్త పట్నం గ్రామానికి చెందిన ఆకుల శివ బ్రహ్మ సాయి, తోట గాయత్రి సీనియర్ పురుషుల, మహిళలు జాతీయ లేజర్ రన్ పోటీలకు ఎంపిక అయినట్లు రాష్ట్ర మోడరన్ పెంటాతలన్ సంఘం అధ్యక్షులు కె హరిబాబు తెలిపారు. వీరు ఏలూరు జిల్లాలోని అల్లూరి సీతగారామరాజు క్రీడా మైదానంలో జులై 10 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీయ జాతీయ మోడరన్ పెంటాతలన్ లో భాగం అయిన లేజర్ పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. ఈ జాతీయ పోటీలు మహారాష్ట్ర లోని నాశిక్ లో అక్టోబర్ 4 వ తేదీ నుండి 6వ జరుగుతాయని అన్నారు. పురుషోత్తపట్నానికి చెందిన తోట గాయత్రి గతంలో కూడా రాష్ట్ర స్థాయి మోడరన్ పెంటతలన్ పోటీలలో, షూటింగ్ బాల్, యోగా వంటి క్రీడలలో కూడా రానించిందని అన్నారు. ఇరువురు క్రీడాకారులు జాతీయ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి విజేతలుగా తిరిగి రావాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, క్రీడా సంఘం నాయకులు, క్రీడాకారులు గాయత్రి, సాయి లను అభినందనాందించారు.

# ప్రభుత్వ స్కూల్ ముద్దు...ప్రైవేట్ స్కూల్ వద్దు

## ...ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రుల సహకారం అవసరం

## మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు



క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల నోముల నర్సయ్య పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యాయి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు తల్లిదండ్రులు కూడా తమ వంతు సహకారం అందించాలని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు పిలుపునిచ్చారు. విద్యార్థుల త్రాగు నీటి సౌకర్యార్థం యాగంటి మల్లిఖార్జునరావు ఏర్పాటు చేసిన త్రాగునీటి ట్యాంకును ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంతకంతో ప్రభుత్వం తరపున అందించిన ప్రశంసాపత్రాన్ని పాఠశాల హెచ్ఎం కేశవరెడ్డి, ఉపాధ్యాయులు ఏడుకొండలు,విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి యాగంటి మల్లిఖార్జునరావు కు అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ సమాజంలో పేదరిక నిర్మూలనకు, అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో పలు సంస్కరణలు చేపట్టిందని తెలిపారు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,బ్యాగులు, యూనిఫాం,షూ,సాక్సులతో పాటు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని యాగంటి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధనపై దృష్టి సారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధులను తొలగించి,వారిని విద్యాబోధనకే పరిమితం చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలు,విద్యా విధానాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతోందని, గతంతో పోలిస్తే సుమారు 1.10 లక్షల మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు ఆయన పేర్కొన్నారు.

పాఠశాలల్లో చిన్నచిన్న మౌలిక వసతుల కల్పనకు ప్రతిసారీ ప్రభుత్వంపై ఆధారపడకుండా తల్లిదండ్రులు కూడా తమ వంతు సహకారం అందించాలని యాగంటి కోరారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందితే భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్,ఉక్కు,సిమెంట్ తదితర రంగాల్లో రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక పెట్టుబడుల ద్వారా యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని యాగంటి మల్లిఖార్జునరావు పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి.

## విద్యారంగంలో వినుకొండ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలవాలి- చీఫ్ విప్ - జివి. ఆంజనేయులు.



క్రైమ్ కౌంటర్ : వినుకొండ -విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాల్‌లో గురువారం జెడ్పీ హైస్కూల్‌లలో పనిచేస్తున్న తెలుగు,ఇంగ్లీష్,హిందీ భాషా ఉపాధ్యాయులు, పీఈటీ ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అధితిగా పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం వినుకొండ నియోజకవర్గంలోని పాఠశాలకు దక్కేలా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించడంతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గాన్ని విద్య, క్రీడా రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీలు,తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల మండాది బోడు సమీపంలో విషాదం

## బైక్‌ను ఢీకొట్టిన కారు, రామయ్య అక్కడికక్కడే దుర్మరణం







క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. నోముల నర్సయ్య. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండాది బోడు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రకాశం జిల్లా కొమ్మరోలుకు చెందిన రామయ్య (28) అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై ఉన్న మరో వ్యక్తి రమేష్ తీవ్రంగా గాయపడగా,చికిత్స నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాగార్జునసాగర్‌లో పని ముగించుకుని స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది . ప్రమాదానికి కారణమైన కారును గుర్తించి మాచర్ల పోలీస్ స్టేషన్ కి తరలించారు, బైక్,మరో వాహనాన్ని కూడా స్టేషన్ వద్దకు తరలించారు,మాచర్ల పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# హై పవర్ కమిటీలో ఏపిబిజేఏ కే ప్రాతినిధ్యం కల్పించాలి

## ఆంధ్రప్రదేశ్ ఐడపిఆర్ కమిషనర్ కె. ఎస్. విశ్వనాథన్ కు వినతి

## సానుకూలంగా స్పందించిన కమిషనర్



**ఏపీ,విజయవాడ,అక్టోబర్ 01(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్):** ప్రభుత్వం జర్నలిస్టులపై దాడుల నివారణకు ఏర్పాటు చేసిన హై పవర్ కమిటీలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఐడపిఆర్ కమిషనర్ కె. ఎస్. విశ్వనాథన్ కు వినతిపత్రం అందజేశారు. విజయవాడ బస్సు భవన్లో ఉన్న సమాచార శాఖ కార్యాలయంలో ఆయనను కలిసి ఏపీ బీజేఏ నాయకులు వినతిపత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ లోని ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ లో దాదాపు 2000 మంది సభ్యులతో 28 జిల్లా శాఖలను కలిగి ఉందనీ, రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొంది సమాచార శాఖ ఏర్పాటు చేసిన అక్రిడిటేషన్ కమిటీలో ప్రాతినిధ్యం వహిస్తున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్ళం. రాష్ట్రంలోని బ్రాడ్ కాస్ట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తోందనీ, ప్రభుత్వం జర్నలిస్టులపై దాడుల నివారణకు ఏర్పాటు చేసిన హై పవర్ కమిటీలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీబీజేఏ ) కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరాము. వినతిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీబీజేఏ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగుమాల రాఘవులు, నాయకులు బొమ్ము గోపి, పల్లె నరేష్, దాసి ప్రతాప్, కాలగడ్డ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు మాలలకు దక్కని. మాచర్ల మున్సిపల్ చైర్మన్ పీఠం

## ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల రూబెన్ మాదిగ




**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. నోముల నర్సయ్య .** పల్నాడు జిల్లా, మాచర్ల మున్సిపల్ చైర్మన్ పీఠం అందని ద్రాక్షగా మారింది, కేవలం ఓసి సామాజిక వర్గంలోని రెడ్లకి ఆర్యవైశ్యులకు బిసి సామాజిక వర్గంలోని వడ్డెరలకు ప్రాధాన్యత ఇస్తూ వస్తుంది,ఎస్సీ సామాజిక వర్గంలోని మాలలకు మాదిగలకు అవకాశం దక్కని పరిస్థితి ఏర్పడిందని ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాచర్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు మాచర్ల రూబెన్ మాదిగ అభిప్రాయం వ్యక్తం చేశారు,

# పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా

## జిల్లాలో 2,23,883 మంది లబ్ధిదారులకు రూ.86.59 కోట్ల పెన్షన్ల పంపిణీ

## అర్హుల ఇంటి వద్దకే పెన్షన్లు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఏపీ,విజయవాడ, అక్టోబర్ 1(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** పేదలకు సామాజిక భద్రత కల్పించి, పేదరిక నిర్మూలనకు తోడ్పడే లక్ష్యంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అర్హులైన లబ్ధిదారుల ఇంటి వద్దకే అందిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

గురువారం విజయవాడ అర్బన్ పరిధిలోని మధురానగర్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జిల్లాలో 2,23,883 మంది లబ్ధిదారులకు రూ.86.59 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఇతర లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చిన్ననాటి మిత్రుల ఆత్మీయత.. పాఠశాలకు ఎల్ఈడీ టీవీ బహూకరణ.




**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** తాము విద్యాభ్యాసం చేసిన పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించాలనే ఉద్దేశంతో చిన్ననాటి మిత్రులు ఎల్ఈడీ టీవీని బహూకరించారు. పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందానికి గురువారం టీవీని అందజేశారు. విద్యార్థులకు డిజిటల్ బోధనను సులభతరం చేయడంతోపాటు పాఠ్యాంశాలను దృశ్యరూపంలో అవగాహన చేసుకునేందుకు ఎల్ఈడీ టీవీ ఉపయోగపడుతుందని మిత్రులు తెలిపారు. తాము చదువుకున్న పాఠశాలకు తిరిగి సేవ చేయడం ఆనందంగా ఉందని, భవిష్యత్‌లోనూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం చిన్ననాటి మిత్రుల సేవాభావాన్ని అభినందించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏర్పుల భాస్కర్, మునుకుంట్ల రాజు, ఎడ్ల నరేష్, జుంజు రాజు, ఉప సర్పంచ్ పోషకపోయిన యాదయ్య, గుంటోజు బిక్షపతి, ఏర్పుల రవికుమార్, తెలుసూరి నగేష్, బత్తుల రమేష్, ఏర్పుల కురు మురళీకృష్ణ, గుండెబోయిన శంకర్, నూతి సతీష్, ఆరూరి అంజయ్య, సాపిడి రామకృష్ణ, తాటిపల్లి జానయ్య, ఆరూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి మున్సిపాలిటీ లో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## ఖిల్లా రోడ్డులో ఉదయం 6.30 గంటల నుంచే లబ్ధిదారులకు పెన్షన్లు అందజేత





**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,అక్టోబర్ 01(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు కొండపల్లి మున్సిపాలిటీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 1న ఖిల్లా రోడ్డులో ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు తదితర అర్హులకు ప్రతి నెలా ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తోంది. ఇందులో భాగంగా లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు కరిమికొండ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుగుదురు శ్రీనివాస్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ జైనుల్ అబేద్దీన్ (అఫ్సర్), యూనిట్ కో-కన్వీనర్ షేక్ ఖాజా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీ.యం.యు.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంద వేణుగోపాల్ రెడ్డి.



**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం (టీ.యం.యు.ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన మంద వేణుగోపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర, త్యాగాలను గుర్తిస్తూ వారి కుటుంబాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టీ.యం.యు.ఎస్ నిరంతరం కృషి చేస్తుందని సంజయ్ దాస్ గౌడ్ తెలిపారు. సంఘం ఆశయాల సాధనతో పాటు ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మంద వేణుగోపాల్ రెడ్డి చురుకైన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఐక్యం చేసి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఉద్యమకారుల గౌరవం, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టీ.యం.యు.ఎస్‌ను మరింత బలోపేతం చేస్తామని అన్నారు.

# పవిత్ర గ్యార్వీ షరీఫ్ పండగ సందర్భంగా భారీ అన్నదానం





**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,అక్టోబర్ 01(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** వెస్ట్ ఇబ్రహీంపట్నంలో పవిత్ర గ్యార్వీ షరీఫ్ జెండా పండగను పురస్కరించుకుని గురువారం సాయంత్రం కుల మాతలకు అతీతంగా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, పెద్దలు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ సభ్యులను ప్రముఖులు అభినందించారు. పండుగల సందర్భంగా పేదలు, నిరుపేదలకు అండగా నిలిచి వారి ఆకలి తీర్చేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మానవత్వం, సోదరభావం, సేవా స్ఫూర్తిని చాటేలా ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి డీఆర్డీఓగా పూర్తి అదనపు బాధ్యతలు



**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతికి సంగారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుత డీఆర్డీఓ ఎం. జ్యోతి అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు 61 రోజుల పాటు సెలవులో వెళ్లనున్న నేపథ్యంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ ఈ బాధ్యతలను ఉమా హారతికి అప్పగించారు. సబ్ కలెక్టర్ బాధ్యతలతో పాటు డీఆర్డీఓగా కూడా ఆమె విధులు నిర్వహించనున్నారు. జిల్లాలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు సజావుగా కొనసాగేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు.

## చర్చి ప్రహరీ గోడ కూల్చివేతపై చర్యలు తీసుకోవాలి

### ప్రాణహాని ఉందంటున్న బిషప్ దుర్గం ప్రభాకర్



**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** రూరల్ మండలం కేసారం గ్రామంలోని బేతెస్థ ప్రార్థనా మందిరం ప్రహరీ గోడ బేసిమెంట్‌ను అక్రమంగా కూల్చివేశారని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిషప్ దుర్గం ప్రభాకర్ కోరారు. తనను బెదిరిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ చింత ఇంద్రయ్య, ఆయన భార్య, అంగన్‌వాడీ టీచర్ చింత సుధారాణి తదితరులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను హతమార్చేందుకు సుపారీ ఇచ్చినట్లు కొందరు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారని తెలిపారు. దీంతో భయాందోళనకు గురై నాలుగు వారాలుగా చర్చికి వెళ్లడం లేదన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, మరోసారి ఫిర్యాదు చేసి జిల్లా ఎస్పీని కలిసి రక్షణ కల్పించాలని కోరనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో మొగిలి ఎల్లయ్య, అబ్రహం, సుధాకర్, కరుణశ్రీ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తతే ఆయుధం.

### ఎస్పీ శరత్ చంద్ర పవార్.. విద్యార్థులతో ఫ్లాష్‌వాక్.




**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:**సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులు, యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సూచించారు. గురువారం నల్లగొండలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఫ్లాష్‌వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డిజిటల్ అరెస్టు, క్యూఆర్ కోడ్, యూపీఐ, ఓటీపీ, ఆన్‌లైన్ బ్యాంకింగ్, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడులు, అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు."ఆగండి.. ఆలోచించండి.. నిర్ధారించుకోండి" అనే విధానాన్ని పాటించాలని కోరారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ నాగరాజు, టూటౌన్ సీఐ ఆది రెడ్డి, ఎస్ఐ సైదాబాబు, పోలీసులు, విద్యార్థులు, అధ్యాపకులు, యువత పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు గ్రీన్‌గ్రోవ్ విద్యార్థులు.

### ముగ్గురి ప్రతిభకు రాష్ట్రస్థాయి పోటీల్లో చోటు.

**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సెప్టెంబర్ 29న నిర్వహించిన హాకీ క్రీడాకారుల ఎంపిక పోటీల్లో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు.9వ తరగతి విద్యార్థిని ఆగు దివ్యభాను అండర్--17 బాలికల విభాగంలో, 6వ తరగతి విద్యార్థిని ఏర్పుల ఊహస్మిత అండర్--14 బాలికల విభాగంలో, 8వ తరగతి విద్యార్థి గంగాపురం మనస్విక్ అండర్--14 బాలుర విభాగంలో ఎంపికయ్యారు. వీరు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో అక్టోబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి



పాఠశాలతోపాటు చిట్యాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఏవో పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయులు అభినందించారు.

## కాంగ్రెస్‌లో 50 కుటుంబాల చేరిక



**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంవీ.పాలెం, తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు, కేశవాపురం గ్రామాలకు చెందిన 50 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంవీ.పాలెం నుంచి సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు, పిండిప్రోలు, కేశవాపురం గ్రామాల నుంచి బీఆర్ఎస్, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన మరో 25 కుటుంబాలు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పిండిప్రోలు గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు మంత్రి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. మంత్రి పొంగులేటి నాయకత్వం, అభివృద్ధి కార్యక్రమాలను ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిన వారికి అండగా ఉంటామని దయాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు తోట వీరభద్రం, కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ మంగీలాల్, మందపల్లి నాగమణి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, నాయకులు దొడ్డా గురవయ్య, షేక్ సలీం, రాయండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలలను నేరాల బాట పట్టకుండా సమష్టి కార్యాచరణ.

### చెడు వ్యసనాలు, మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక దృష్టి.

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** బాలలు నేరాల బాట పట్టకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. బాలల రక్షణ, బాల నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల వినియోగం నివారణ, బాలల హక్కుల పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో బాలల రక్షణ వ్యవస్థకు సంబంధించిన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో బాలలు నేరాలకు పాల్పడటానికి దారితీస్తున్న పరిస్థితులు, చెడు వ్యసనాలకు బానిసలవుతున్న కారణాలు, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల విద్య, వైద్యం, సంక్షేమం, రక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచడం, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, కౌన్సెలింగ్ నిర్వహించడం, అవసరమైన వైద్య, మానసిక సహాయం అందించడం ద్వారా బాలలను నేరాలకు దూరంగా ఉంచవచ్చన్నారు.

ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే కొందరు పిల్లలు దొంగతనాలు, మద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలతో పాటు వివిధ నేరాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 130 మంది బాలలు వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో భాగమైన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు నేరాల వైపు మళ్లడానికి గల సామాజిక, కుటుంబ, ఆర్థిక, మానసిక కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, కుటుంబ సమస్యలు, పేదరికం, చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, మత్తు పదార్థాల లభ్యత, పాఠశాలలకు




దూరమవడం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలన్నారు.యూనిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ ఇసిడోర్ ఫిలిప్స్ మాట్లాడుతూ.. హింస, దోపిడీ, బాల కార్మికత్వం, చెడు వ్యసనాలు, నేర ప్రవృత్తులు తదితర ప్రమాదాల నుంచి పిల్లలను రక్షించడం అందరి బాధ్యత అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, అధికారులు, సమాజం సమష్టిగా పనిచేసి పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. బాలలు నేరాలకు పాల్పడినప్పుడు కేవలం శిక్షాత్మక చర్యలకే పరిమితం కాకుండా వారి వయసు, కుటుంబ పరిస్థితులు, విద్య, మానసిక స్థితి, సామాజిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని బాల న్యాయ విధానాల ప్రకారం మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, కుటుంబ సహకారం, కౌన్సెలింగ్ ద్వారా వారు తిరిగి నేరాల వైపు వెళ్లకుండా చూడాలని అన్నారు.

సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, జడ్పీ సీఈవో ప్రేమ్ కరుణ్ రెడ్డి, డీఎస్పీలు శివరాం రెడ్డి, రవి, శ్రీనివాస్ రావుతో పాటు విద్య, వైద్య ఆరోగ్య, పోలీస్, యువజన క్రీడలు, పంచాయతీరాజ్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నేలపట్ల సర్పంచ్ వసంతపై వచ్చిన ఫిర్యాదుపై డీఎల్‌పీవో విచారణ

### కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని వెల్లడి



**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** గ్రామపంచాయతీ పాలనలో సర్పంచ్ భర్త జోక్యంతో పాటు, అందుకు ప్రోత్సహిస్తున్నారంటూ సర్పంచ్ గంగాపురం వసంతపై వచ్చిన ఫిర్యాదుపై డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో) ప్రతాప్ నాయక్ గురువారం విచారణ చేపట్టారు. ఉపసర్పంచ్ చిన్నం బాలరాజుతో పాటు వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన నేలపట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు.ఈ విచారణకు సర్పంచ్ వసంత, ఆమె భర్త నాగేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులంతా హాజరయ్యారు. పాలనలో భర్త జోక్యం, పారదర్శకత, పాలకవర్గ సభ్యుల పాత్రపై సంబంధిత వ్యక్తుల అభిప్రాయాలను డీఎల్‌పీవో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫిర్యాదులోని అంశాలను పరిశీలించి సమగ్ర నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని, తదుపరి చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. పంచాయతీ పరిపాలన ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా, సమన్వయంతో సాగాలని పాలకవర్గానికి సూచించారు.

# రేషన్‌కార్డుకు రూ. 500 వసూలు...పై విచారణ

### షాపు నిర్వాహకుడిపై చర్యలకు అధికారులకు సిఫారసు



**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీకి రూ. 500 వసూలు చేసిన విషయంలో విచారణ నివేదికను పై అధికారులకు అందజేస్తామని విచారణ అధికారి, ఏఎస్‌వో సంధ్య పేర్కొన్నారు. 'రేషన్‌కార్డుకు రూ. 500 వసూలు..' అంటూ పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన సివిల్ సప్లై అధికారులు గురువారం మౌలాలి పరిధిలోని గాంధీనగర్ కమ్యూనిటీహాల్ వద్ద చేపట్టిన స్మార్ట్‌కార్డుల పంపిణీ కేంద్రాల వద్ద విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లతో కలిసి ఏఎస్‌వో విచారణ చేపట్టారు. గత రెండు, మూడు నెలల క్రితం వచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ కార్డుతోపాటు రేషన్‌కార్డు ఇప్పిస్తామని చెప్పి గాంధీనగర్‌లో గల రేషన్‌షాపు (3302172) నిర్వాహకుడు వెంకటేష్ వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు.

?దినసరి కూలి పనులు చేసుకునే వారి వద్ద వసూళ్లు చేసినట్లు గుర్తించమని అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విచారణ చేస్తున్న క్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్‌షాపు నిర్వాహకుడిపై అధికారుల ముందే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని లబ్ధిదారులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు. ఇక్కడ జరిగిన విచారణ నివేదికను జిల్లా సివిల్ సప్లై ఉన్నతాధికారులకు అందజేసి షాపు నిర్వాహకుడిపై చర్యలకు సిఫారసు చేస్తామని ఏఎస్‌వో సంధ్య తెలిపారు. ఈ విచారణలో ఇన్‌స్పెక్టర్లు కిరణ్‌కుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞత సభకు రావాలని జగ్గారెడ్డిని ఆహ్వానించిన గ్రామ పాలన అధికారులు



**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** గ్రామ పాలన అధికారులుగా నియామకమై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించనున్న కృతజ్ఞత సభకు హాజరుకావాలని గ్రామ పాలన అధికారుల సంఘం నాయకులు జగ్గారెడ్డిని ఆహ్వానించారు. గురువారం ఐబీ అతిథి గృహంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తిరిగి తమ సొంత శాఖల్లో విధులు నిర్వహించే అవకాశం లభించిందని వారు వివరించారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ పాలన అధికారులకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సుజాత, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా ర్యాంకు 5వ స్థానానికి తీసుకురావాలి.

**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** విద్యకు సంబంధించిన అన్ని అంశాల్లో నల్లగొండ జిల్లాను వచ్చే నెల నాటికి రాష్ట్రంలో 5వ స్థానానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫాన్సో హైస్కూల్‌లో ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, హెడ్‌మాస్టర్లకు ఎఫ్ఎల్ఎన్‌పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వెనుకబడిన పాఠశాలలు, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, యూడైస్‌ను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. విద్యతోపాటు పారిశుధ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# కెమికల్ పరిశ్రమలను వెంటనే మూసివేయాలి

### చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముట్టడి..
### సీపీఎం మహాధర్నా.. 11 కి.మీ. పాదయాత్ర
### నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి: ఎం.డి. జహంగీర్




**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** పోచంపల్లి మండలం అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల్లో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రసాయన పరిశ్రమలను తక్షణమే మూసివేయాలని, కాలుష్యం వల్ల నష్టపోయిన రైతాంగానికి తగిన పరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జహంగీర్ డిమాండ్ చేశారు. కాలుష్య పరిశ్రమలను తరలించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంతమ్మగూడెం నుంచి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వరకు 11 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన మహాధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.?పరిశ్రమల నుంచి వెలువడుతున్న ప్రమాదకర రసాయన వ్యర్థాలు, పొగ వల్ల నీరు, వాయువు తీవ్రంగా కాలుష్యమవుతున్నాయని జహంగీర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సి.పీ.సి.బి.) కూడా గాలిలో 12 రకాల ప్రమాదకర రసాయనాలు ఉన్నట్లు గుర్తించిందని, ఈ కాలుష్యం వల్ల స్థానికులు క్యాన్సర్, నాడీ వ్యవస్థ వైకల్యం, కిడ్నీ సమస్యల బారిన పడుతున్నారని మండిపడ్డారు. పండించిన పంటలు విషతుల్యమై వ్యవసాయం, పశుపోషణ దెబ్బతింటున్నాయని తెలిపారు. 2019 కమిటీ సూచనల ప్రకారం ఎకరానికి రూ.52,000 చొప్పున పరిహారం అందించాలని, కలెక్టరేట్‌లో జమ చేసిన రూ.23 లక్షల పంట నష్టపరిహారాన్ని వెంటనే పంపిణీ చేయాలన్నారు. పరిహారం అంచనా వేసే కమిటీల్లో స్థానిక రైతులకు అవకాశం కల్పిస్తూ రీ-సర్వే చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ?సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ.. నియమాలు ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు ప్రత్యేక వైద్య శిబిరాలు, ఉపాధి సహాయం అందించాలని కోరారు. ధర్నా అనంతరం నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఆర్డీవో.. 15 రోజుల్లోగా రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని, రీ-సర్వేతో పాటు ఇతర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రసాదం విష్ణు, బూరుగు కృష్ణారెడ్డి, గూడూరు అంజిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఎండి పాషా, గడ్డం వెంకటేష్, నర్సింహ్మా, పొట్ట శ్రీనివాస్, సామ జంగారెడ్డి అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో ఇంటింటికీ వెళ్లి పత్రాల పరిశీలన- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా పెండింగ్ దరఖాస్తులపై బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ధ్రువపత్రాలను పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లా పరిస్థితులను వివరించారు. జిల్లాలో ఎస్ఐఆర్‌కు సంబంధించి 100 శాతం నోటీసులు జారీ చేశామని, ఫారం-6 కింద వచ్చిన 4,300 దరఖాస్తులను ఇప్పటికే పరిశీలించినట్లు చెప్పారు.

నల్గొండ--వరంగల్--ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఫారం-18 ద్వారా 42,972 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిని క్షేత్రస్థాయిలో వేగంగా పరిశీలిస్తామన్నారు. గతంలో 605 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం 644కు పెంచేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇప్పటికే సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. వృద్ధులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, ఫారం-6 దరఖాస్తులకు తప్పనిసరిగా డిక్లరేషన్ తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఫారం-6, 7, 8 వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే. శ్రీనివాస్, డీఆర్ఓ దశరథ్, ఆర్డీఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ తర్వాత బాలుడి పరిస్థితి విషమం

### కోమాలోకి వెళ్లాడని కుటుంబ సభ్యుల ఆందోళన.. వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపణ

**క్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** గొంతులో గడ్డల సమస్యతో ఆసుపత్రిలో చేరిన 14 ఏళ్ల బాలుడి పరిస్థితి ఆపరేషన్ అనంతరం విషమించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రస్తుతం బాలుడు కోమాలో ఉన్నాడని పేర్కొంటూ వైద్యుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపిస్తూ గురువారం సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట బాలుడి తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. సూర్యాపేట పట్టణంలోని 25వ వార్డు చంద్రన్నకుంటకు చెందిన మైదం ఉపేందర్, ఉష దంపతుల కుమారుడు తారక్ (14) కొంతకాలంగా గొంతులో గడ్డల సమస్యతో బాధపడుతున్నాడు. దీంతో వారం రోజుల క్రితం కొత్త బస్టాండ్ సమీపంలోని ఓ ప్రైవేట్ ఈఎన్‌టీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. వైద్య పరీక్షల అనంతరం ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని, సుమారు రూ.80 వేల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం బాలుడికి ఆపరేషన్ నిర్వహించారని, ఆ సమయంలో ఆక్సిజన్ అయిపోయిందని వైద్యుడు, సిబ్బంది కొద్దిసేపు ఆపరేషన్ థియేటర్ నుంచి బయటకు వచ్చారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అనంతరం బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమించిందని తెలిపారు. మరో ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్న సమయంలో బాలుడి మెదడుకు తీవ్ర నష్టం జరిగినట్లు వైద్యులు తెలిపారని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

**కారణాలు వెల్లడించాలి**

గొంతులో గడ్డల సమస్యకు చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువస్తే ప్రస్తుతం మెదడుకు సంబంధించిన సమస్య తలెత్తిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. బాలుడి పరిస్థితి విషమించడానికి గల అసలు కారణాలను అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలని కోరారు.




**వైద్యుడి వివరణ**

ఈ విషయంపై వైద్యుడు ఆనందరావును సంప్రదించగా.. మూడు రోజుల క్రితం బాలుడికి ఆపరేషన్ నిర్వహించామని, ఆ సమయంలో బాలుడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై విచారణ జరగాల్సి ఉందని పేర్కొన్నారు.

# స్వచ్ఛతపై అవగాహన.. కంగ్టిలో పారిశుధ్య కార్యక్రమం



**ఽక్రైం కౌంటర్ న్యూస్ అక్టోబర్ 01:** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన గ్రామాన్ని నిర్మించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దయాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, గ్రామ సర్పంచ్ కృష్ణ ముదిరాజ్, పోలీస్ పాటిల్ శివాజీ రావు, నాగూర్ ఈశ్వర్‌తో పాటు పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.